తరంగాలు
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
94949 23460

ఎడిటర్ : గడ్డం నాగరాజు
RNI . TELTEL / 2022 / 83463
జాతీయ దిన పత్రిక
# తరంగాలు
Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్
శనివారం
4 మే 2024
సంపుటి : 01
సంచిక : 336
పేజీలు : 8
వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa
Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna



# కాంగ్రెస్,బిజెపి నేతల్లో వణుకు



- అందుకే ఇద్దరు ఒక్కటై నాపై నిషేధం విధించారు
- సమస్యలపై నిలదీస్తుంటే నీళ్లు నములుతున్నారు
- అమిత్ షా ప్రచారాలపై ఇసి ఎందుకు ఆంక్షలు పెట్టదు
- రామగుండం నుంచి బస్సుయాత్ర ప్రారంభించిన కెసిఆర్

**తరంగాలు-రామగుండం,**

నా బస్సు యాత్రతో కాంగ్రెస్, బీజేపీ నేతల గుండెలు వణుకుతున్నాయని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అన్నారు. ఇద్దరు కుమ్మక్కై నన్ను నిలువరించాలని నా ప్రచారంపై నిషేధం విధించారు అని కేసీఆర్ తెలిపారు. పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోని రామగుండంలో నిర్వహించిన రోడ్ షోలో కేసీఆర్ పాల్గొని ప్రసంగించారు. 48 గంటల తర్వాత నిషేధించబడిన నా గొంతు మళ్లీ మాట్లాడుతుంది. నేను ఏం చేశానని నా గొంతును ఆపారు. ఎందుకోసం నా గొంతను నొక్కేశారు. ఈ రాష్ట్రంలో చేనేత కార్మికులకు ఆర్డర్లు ఇవ్వడం లేదని, గత ప్రభుత్వం ఇచ్చిన ఆర్డర్ల బిల్లులు చెల్లించడం లేదని, నేతన్నలు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని -మిగతా 2 లో



## రిజర్వేసన్లు ఉండాలంటే కాంగ్రెస్ గెలవాలి

- పదేళ్లుగా మోడీ చేసిందేమీ లేదు
- విభజన హామీలు తుంగలో తొక్కారు
- బయ్యారం ఉక్కు, కోచ్ ఫ్యాక్టరీ తరలింపు
- బిజెపి ఎజెండాలో రాజ్యాంగం రద్దు..రిజర్వేషన్ల రద్దు
- కులగణన చేపట్టకుండా చేయడంలో ఆంతర్యమిదే
- 400 సీట్ల వెనక భారీ కుట్ర దాగివుంది
- లక్షల కోట్ల నిధులు గుజరాత్‌కు తరలింపు
- ధర్మపురి సభలో సిఎం రేవంత్ రెడ్డి పిలుపు

**తరంగాలు-ధర్మపురి,**

పదేళ్లుగా మోడీ తెలంగాణకు చేసిందేమీ లేదని..రేపు మరేదో చేస్తారన్న ఆశా లేదని ప్రధాని మోదీపై సీఎం రేవంత్ రెడ్డి విమర్శలు గుప్పించారు. రాజ్యాంగాన్ని మార్చడం, రిజర్వేషన్లను రద్దచేయడమే లక్ష్యంగా బిజెపి -మిగతా 2 లో

## బిఆర్ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా రాకేశ్ రెడ్డి

- అభ్యర్థిత్వం ఖరారు చేసిన కెసిఆర్



**తరంగాలు-హైదరాబాద్**


:నల్గొండ, ఖమ్మం, వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ బీఆర్ఎస్ అభ్యర్థిగా ఏనుగుల రాకేశ్ రెడ్డి పేరు ఖరారైంది. శుక్రవారం బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ అధికారికంగా ప్రకటించారు. గత ఎన్నికలకు ముందు రాకేశ్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఇప్పటికే కాంగ్రెస్ అభ్యర్థిగా చింతపండు నవీన్ అలియస్ తీన్మార్ మల్లన్న పేరు ప్రకటించారు. ఆయన నామినేషన్ -మిగతా 2 లో



## కేజ్రీవాల్ బెయిల్ పిటిషన్ పరిశీలిన

- ఎన్నికల నేపథ్యంలో బెయిల్ పిటిషన్‌పై విచారణ

**తరంగాలు-న్యూఢిల్లీ,** ఢిల్లీ ముఖ్యమంత్రి కేజీవ్రాల్ కు ఒకవేళ తాత్కాలిక బెయిల్ ఇవ్వాలనుకుంటే ఎలాంటి కండిషన్స్ పెట్టాలో తయారు చేయమని ఈడిని శుక్రవారం సుప్రీంకోర్టు ఆదేశించింది. ఈ విషయాన్ని మే 7న చేపట్టనున్నట్లు కూడా తెలిపింది. మేము బెయిల్ ఇస్తామో లేదో కానీ ఏ పక్షానికి ఆశ్చర్యకరంగా ఉండకుండా చూడాలన్నదే మా ఉద్దేశ్యం అని న్యాయమూర్తులు సంజీవ్ ఖన్నా, దీపాంకర్ దత్తా తో కూడిన -మిగతా 2 లో



## బోనులో చిక్కిన శంషాబాద్ చిరుత

- రాత్రి పట్టుకున్నట్లు అటవీ శాఖ వెల్లడి

హైదరాబాద్,
ఎట్టకేలకు శంషాబాద్ విమానాశ్రయంలో ఏర్పాటు చేసిన బోనులో చిరుత చిక్కింది. ఐదు రోజులుగా చిరుత కోసం అటవీ శాఖ అధికారులు గాలింపు చర్యలు చేపట్టారు. దీన్ని పట్టుకోవడానికి ఐదు బోన్లు, 20 కెమెరాలు ఏర్పాటు చేశారు. ఈ చిరుతను నెహ్రూ జూ పార్కుకు తరలించనున్నారు. జూలో దీని ఆరోగ్య పరిస్థితిని పరిశీలించి అమ్రాబాద్

## ఎమ్మెల్సీగా నామినేషన్ వేసిన తీన్మార్ మల్లన్న



- భారీగా ర్యాలీతో వచ్చి నామినేషన్
- కార్యక్రమంలో మంత్రి కోమటిరెడ్డి తదితరుల హాజరు
- ఆస్తిని ప్రభుత్వానికి రాసిచ్చిన తీన్మార్ మల్లన్న

**తరంగాలు-నల్లగొండ,**

జర్నలిస్ట్, కాంగ్రెస్ యువనేత తీన్మార్ మల్లన్న అలియాస్ చింతపండు నవీన్ కీలక నిర్ణయం తీసుకున్నారు. తాను, తన కుటుంబం పేరిట ఉన్న మొత్తం ఆస్తిని రాష్ట్ర ప్రభుత్వానికి బాండ్ రూపంలో రాసిచ్చి సంచలనానికి తెరలేపారు. నల్లగొండ, ఖమ్మం, వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా నామినేషన్ సందర్భంగా తీన్మార్ మల్లన్న ఈ నిర్ణయం తీసుకున్నారు. తనకున్న రూ. 1.50కోట్ల ఆస్తులను ప్రభుత్వానికి అప్పగిస్తున్నట్లు కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న ప్రకటించారు. గతంలో ఇచ్చిన మాటకు కట్టుబడి జర్నలిస్ట్ తీన్మార్ మల్లన్న చెప్పిన పని చేసి చూపించారు. తీన్మార్ మల్లన్న (చింతపండు నవీన్ కుమార్) శుక్రవారం నల్లగొండ పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఖమ్మం, నల్లగొండ, వరంగల్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా -మిగతా 2 లో



## సిద్దిపేటలో సిఎం రేవంత్‌కు సన్మానం చేస్తా

- సిఎం రేవంత్ సవాల్ స్వకీరిస్తున్నా
- ఆరు గ్యారెంటీలు..రుణమాఫీ చేయాల్సిందే
- అప్పుడే రాజీనామాతో సిద్ధంగా ఉంటా
- సిద్దిపేట బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు

**తరంగాలు-సిద్ది పేట**

సీఎం రేవంత్ రెడ్డి సవాల్‌ను స్వీకరిస్తున్నట్లు మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు మరోసారి స్పష్టం చేశారు. పంద్రాగస్టులోగా ఆరు గ్యారెంటీలు, రూ. 2 లక్షల రుణమాఫీ అమలు చేస్తే.. రాజీనామా చేస్తానని ఆయన తేల్చిచెప్పారు. సిద్దిపేటలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో హరీశ్‌రావు మాట్లాడారు.కాంగ్రెస్ బాండ్ పేపర్ బౌన్స్ అయిందన్నారు. ఇచ్చిన మాట నిలబెట్టుకోకపోతే సీఎం రేవంత్ రెడ్డి రాజీనామా చేస్తారా..? -మిగతా 2 లో

## నేరుగా విచారణకు హాజరవుతా



**తరంగాలు-న్యూఢిలీ**

ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న బీఆర్ఎస్ నాయకురాలు, ఎమ్మెల్సీ కవిత జ్యూడీషియల్ కస్టడీ మే 7వ తేదీతో ముగియనుంది. దీంతో ఆమెను అధికారులు కోర్టు ముందు హాజరుపరచనున్నారు. అయితే, తనను కోర్టుకు నేరుగా హాజరుపరచాలని.. వీడియో కాన్ఫరెన్స్ వద్దని కోర్టును కవిత కోరారు. ఈ మేరకు కోర్టుకు దరఖాస్తు చేసుకున్నారు. ఢిల్లీ మద్యం పాలసీ కుంభకోణం కేసులో ఎమ్మెల్సీ కవిత విచారణ ఖైదీగా తీహార్ జైల్లో జ్యూడీషియల్ కస్టడీలో ఉన్నారు. అయితే, గతంలో కస్టడీ ముగిసినప్పుడు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆమెను అధికారులు కోర్టు ధర్మాసనం ఎదుట హాజరుపరిచారు . ఇప్పుడు కూడా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా విచారణకు హాజరుపరిచే -మిగతా 2 లో

# కాంగ్రెస్,బిజెపి నేతల్లో వణుకు

(మొదటి తరువాయి)

బీఆర్ఎస్ నేతలు ప్రశ్నిస్తే.. మీరు మొన్నటిదాకా దొబ్బితన్నది చాలాదా..? అని కాంగ్రెస్ నాయకుడు మాట్లాడిండు. నిరోధ్‌లు, పాపడాలు అమ్ముకోండి అని ఆ కాంగ్రెస్ నేత మాట్లాడారు. చేనేత కార్మికులంటే అలకగా కనబడుతున్నారా..? అని కోపంలో ఒక మాట మాట్లాడాను. రూ. 370 కోట్ల బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని, వాటిని విడుదల చేయాలని అడిగితే నిరోధ్‌లు అమ్ముకోండి అంటే కోపంతో ఒక మాట అన్నాను అని కేసీఆర్ తెలిపారు. నేను బస్సు యాత్ర చేపట్టిన తర్వాత కాంగ్రెస్, బీజేపీకి గుండెలు వణుకుతున్నాయి.ఇద్దరు కుమ్మక్కై నిలువరించాలని కుట్ర చేశారు.. ప్రచారంపై బ్యాన్ పెట్టారు. నేను ఇక్కడికి 2 గంటల ముందే ఉంచాను. బ్యాన్ ఉన్నందుకు 8.15 తర్వాత బయటకు వచ్చాను. రాజకీయాల్లో మతం గురించి మాట్లాడటం ఎన్నికల నిబంధనలకు విరుద్ధం. కానీ అమిత్ షా తన చేతిలో దేవుడి బొమ్మ పెట్టుకుని మాట్లాడుతుంటే ఈసీకి కనిపించదు. ప్రధాని మోదీ హిందూవులు ముస్లింలు అని మాట్లాడితే ఈసీకి కనిపించదు. ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలు ఏం చేశావని అడిగితే గుడ్లు పీకి గోలీలు ఆడుతాం, పండవెట్టి తొక్కుతాం అని మాట్లాడితే ఈసీకి కనబడదు. చేనేత కార్మికుల పక్షాన మాట్లాడితే ఈ రకంగా బ్యాన్ చేశారు. ఎన్నికల్లో ఏ పార్టీ గెలవాలనేది ప్రజలే నిర్ణయిస్తారు అని కేసీఆర్ పేర్కొన్నారు.

## కేజ్రీవాల్ బెయిల్ పిటిషన్ పరిశీలిన

(మొదటి తరువాయి)

ధర్మాసనం తెలిపింది. అంతేకాక బెయిల్ మంజూరు చేస్తామని ఇరు వర్గాలు ముందుగానే అభిప్రాయానికి రాకూడదని కూడా చెప్పింది. దేశ రాజధానిలో ఎన్నికల నేపథ్యంలో అరవింద్ కేజ్రీవాల్ దాఖలు చేసిన మధ్యంతర బెయిల్ అంశంపై వాదనలు వింటామని సుప్రీంకోర్టు పేర్కొంది. ఇందుకు సంబంధించిన పిటిషన్‌ను మే 7న విచారిస్తామని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ కు తెలిపింది. ఈక్రమంలో విచారణకు సిద్ధమై రావాలని ఈడీ తరఫు న్యాయవాదికి సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సంజయ్ ఖన్నా, జస్టిస్ దీపాంకర్ దత్తాలతో కూడిన ధర్మాసనం స్పష్టంచేసింది. 'ఈడీ అరెస్టుకు వ్యతిరేకంగా కేజ్రీవాల్ దాఖలు చేసిన పిటిషన్ విచారణకు సమయం పట్టే అవకాశం ఉంది. అందుకే ఆయన మధ్యంతర బెయిల్ పిటిషన్ విచారణను పరిశీలిస్తాం' అని సుప్రీం ధర్మాసనం వెల్లడించింది. దీనిపై స్పందిస్తూ.. మధ్యంతర బెయిల్ పిటిషన్‌ను తాము వ్యతిరేకిస్తామని ఈడీ తరఫున అడిషనల్ సొలిసిటర్ జనరల్ ఎస్‌వీ రాజు పేర్కొన్నారు. దాంతో మరింత స్పష్టతనిచ్చిన ధర్మాసనం.. 'కేవలం పిటిషన్‌ను మాత్రమే విచారిస్తాం, బెయిల్ ఇస్తామని చెప్పడం లేదు. చివరకు బెయిల్ ఇవ్వొచ్చు, ఇవ్వకపోవచ్చు' అని తెలిపింది.

## బిఆర్ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా రాకేశ్ రెడ్డి

(మొదటి తరువాయి)

కూడా దాఖలు చేశారు. 2021లో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి పల్లా రాజేశ్వర్ రెడ్డి విజయం సాధించారు. అయితే గతేడాది డిసెంబర్ లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో జనగామ ఎమ్మెల్యేగా పల్లా రాజేశ్వర్ రెడ్డి ఎమ్మెల్యేగా గెలిచారు. తన ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేయగా ఉప ఎన్నికలు వచ్చాయి. వరంగల్, ఖమ్మం, నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికకు కేంద్ర ఎన్నికల సంఘం నోటిఫికేషన్ విడుదల చేసింది. మే 2 నుంచి ప్రారంభమైన నామినేషన్ల స్వీకరణ మే 9 వరకూ కొనసాగనుంది. మే 13వ తేది వరకూ నామినేషన్ల ఉప సంహరణ గడువు ఉండగా, ఈ నెల 27న పోలింగ్ నిర్వహించనున్నారు. జూన్ 5న ఎమ్మెల్సీ ఎన్నికల ఓట్ల లెక్కింపు ఉంటుంది.

## సిద్దిపేటలో సిఎం రేవంత్‌కు సన్మానం చేస్తా

(మొదటి తరువాయి)

అని హరీశ్‌రావు ప్రశ్నించారు.ప్రెస్ అకాడమీ చైర్మన్ వద్ద ఇద్దరి రాజీనామాలు ఉంచుదాం. రేవంత్ రెడ్డి రాజీనామా లేఖ ఇచ్చిన 10 నిమిషాల్లోనే తన రాజీనామా లేఖ పంపిస్తాను. స్పీకర్ ఫార్మాట్‌లోనే రాజీనామా లేఖ అందజేస్తాను. పంద్రాగస్టు లోగా ఆరు గ్యారెంటీలు, రుణమాఫీ చేస్తే రాజీనామా ఆమోదించుకుంటాను. ఆ తర్వాత సిద్ధిపేటకు రేవంత్ రెడ్డిని పిలిపించి శాలువాతో సన్మానం చేస్తానని పేర్కొన్నారు. వందరోజుల్లో ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని చెప్పిన కాంగ్రెస్ పార్టీ.. ఆ గడువు దాటిపోయినా పత్తా లేదన్నారు. ఇప్పుడేమో పంద్రాగస్టు లోగా చేస్తామని చెబుతున్నారు. పదవుల కోసం చిల్లర రాజకీయాలు చేయడం తనకు అలవాటు లేదన్నారు. రాష్ట్రాన్ని తెచ్చింది సిద్ధిపేటనే.. తెలంగాణ రావడానికి కేసీఆరే కారణం. తెలంగాణకు, కేసీఆర్‌కు రేవంత్ రెడ్డి రుణపడి ఉండాలన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి జరగలేదని రేవంత్ రెడ్డి చెప్పడం పచ్చి అబద్ధం.. ఇది ప్రజలందరికీ తెలుసు అని హరీశ్‌రావు పేర్కొన్నారు.తెలంగాణ తెచ్చిందే సిద్ధిపేట .. సిద్దిపేట లేకుంటే తెలంగాణ వచ్చేది కాదన్నారు. అభివృద్ధి అంతా మెదక్ లోనే జరిగిందన్న సీఎం రేవంత్ రెడ్డి...ఇపుడు సిద్దిపేటకు బీఆర్ఎస్ చేసిందేమి లేదంటున్నారని ధ్వజమెత్తారు. రేవంత్ రెడ్డి సీఎం అయ్యాడంటే సిద్ధిపేట పుణ్యమేనని చెప్పారు. తన చాలెంజ్ ను సీఎం రేవంత్ ఇప్పటికీ స్వీకరించలేదన్నారు. ఆరుగ్యారంటీలు అమలు చేస్తే రాజీనామా చేయడానికి సిద్ధమని మరోసారి చెప్పారు. పదవుల కోసం విలువలు లేని రాజకీయాలు చేయనన్నారు .తన పదవి కంటే ప్రజల మేలే ముఖ్యమన్నారు. రేవంత్ రెడ్డి నాడు బాండ్ పేపర్లు, ఇపుడు గాడ్ ప్రామిస్ లు చేస్తున్నారని చెప్పారు. ఒకరు దేవున్ని చూయించి మరొకరు దేవునిపై ఒట్టేసి ఓట్లడుగుతున్నారని విమర్శించారు. రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ రంగం కుదేలయ్యిందన్నారు హరీశ్ రావు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక భూములు విలువ బాగా పడిపోయాయని.. రాష్ట్రం దివాల తీసిందని ముఖ్యమంత్రి అనడంతో పెట్టుబడులు రాకుండా పోయాయన్నారు. దీంతో రాష్ట్ర ఆదాయం పడిపోయిందన్నారు.

# రిజర్వేసన్లు ఉండాలంటే కాంగ్రెస్ గెలవాలి

(మొదటి తరువాయి)

పనిచేస్తోందని అన్నారు. అందుకే కులగణన, జనాభా లెక్కల సేకరణ గత పదేళ్లుగా చేపట్టలేదని రేవంత్ రెడ్డి అన్నారు. బిజెపి ఎజెండా మేరకు ముందుకు సాగుతోందని సిఎం విమర్శలు చేశారు. ధర్మపురిలో జరిగిన జనజాతర సభలో సిఎం మాట్లాడారు.పెద్దపల్లి కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణకు మద్దతుగా ధర్మపురిలో నిర్వహించిన జనజాతర సభలో సీఎం ప్రసంగించారు. మోదీ వాట్సప్ యూనివర్సిటీని నడుపుతున్నారని విమర్శించారు. కిషన్ రెడ్డి మంత్రిగా ఉండి తెలంగాణకు ఏం తెచ్చారని ప్రశ్నించారు. బయ్యారం ఉక్కు, వరంగల్ రైల్వే కోచ్ ఏం చేశారని నిలదీశారు. అబద్దాల పోటి పెడితే బీజేపీ నేతలతో ఎవ్వరూ పోటీ పడలేరని విమర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ నేతలు అబద్దాలు చెప్పడంలో పీహెడీ చేశారని ఆరోపించారు. తెలంగాణకు ఏం చేయని బీజేపీ లక్షల కోట్ల నిధులు గుజరాత్ కు తీసుకెళ్లారని ఆరోపించారు. పదేళ్ళ ప్రధానిగా ఉన్న నరేంద్ర మోదీ మూడోసారి అధికారంలోకి రావాలని 400 సీట్లు కావాలని అడుగుతున్నారని చెప్పారు. ఆ 400 సీట్లు రాజ్యాంగాన్ని మార్చడం కోసమే అడుగుతున్నారని ఆరోపించారు. రిజర్వేషన్లు రద్దు చేయాలని బీజేపీ చూస్తుందని అందుకే 8 రాష్ట్రాల ప్రభుత్వాలను పడగొట్టారని తెలిపారు. 2021లో ఎందుకు జనాభా లెక్కలు చేయలేదని ప్రశ్నించారు. రిజర్వేషన్లు రద్దు చేసే అధికారం మీకు ఎవరిచ్చారని నిలదీశారు. గాంధీ కుటుంబానికి పదవులపై వ్యామోహం లేదని చెప్పారు. రాహుల్ గాంధీ ప్రధాని అయితే కానీ రిజర్వేషన్లు ఉండవని చెప్పారు. ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లు పెంచడమే కాకుండా బలహీనవర్గాల కులగణన కాంగ్రెస్ చేస్తుందని చెప్పారు. రిజర్వేషన్లే ప్రధాన అంశంగా లోక్‌సభ ఎన్నికలు జరుగుతున్నాయని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. నేతకాని కార్పొరేషన్, సింగరేణి సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. లోక్‌సభ ఎన్నికల్లో భారాసకు ఓటు అడిగే నైతిక హక్కు లేదన్నారు. పోటీ చేసే అభ్యర్థి లేక .. ధర్మపురి ప్రజలు తిరస్కరించిన కొప్పుల ఈశ్వర్‌నే మళ్లీ ఎంపీ అభ్యర్థిగా భారాస నిలబెట్టిందని ఆక్షేపించారు. భాజపా నేతలు నోరు తెరిస్తే అబద్ధాలు చెబుతున్నారని మండిపడ్డారు. మోదీ వాట్సాప్ వర్సిటీలో అన్నీ అబద్దాలే ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. పదేళ్లు దేశ ప్రధానిగా ఉన్న మోదీ, ఐదేళ్లు కేంద్రమంత్రిగా ఉన్న కిషన్‌రెడ్డి రాష్ట్రానికి ఏం చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. విభజనచట్టంలో సోనియాగాంధీ ఇచ్చిన బయ్యారం ఉక్కు కర్మాగారాన్ని కాలగర్భంలో కలిపేశారన్నారు. కాజీపేటకు ఇచ్చిన రైల్వే కోచ్ ఫ్యాక్టరీని లాతూర్‌కు తరలించుకుపోయారని ఆరోపించారు. నాలుగువేల మెగావాట్ల సామర్థ్యంలో ఎన్‌టీపీసీ విద్యుత్ ఉత్పత్తి సంస్థను నిర్మించాల్సింది. పదేళ్లలో 1600 మెగావాట్లతో నిర్మించారు. రంగారెడ్డి జిల్లాకు ఐటీఐఆర్ కారిడార్‌ను సోనియాగాంధీ ఇస్తే దానిని రద్దు చేశారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టును జాతీయ ప్రాజెక్టుగా గుర్తించకుండా మొండి చేయి చూపించారు. గిరిజన యూనివర్సిటీ, ఐఐటీ, ఐఐఎం ఇలా చెప్పుకొంటూ పోతే పెద్ద జాబితానే ఉంది. గుజరాత్‌కు మాత్రం బుల్లెట్ రైలు, సబర్మతి రివర్ ఫ్రంట్ తీసుకెళ్లారు. రూ.లక్ష కోట్ల నిధులు తరలించుకు పోయారు. గుజరాత్‌లో ఉన్నవారేనా? తెలంగాణలోఉన్న వాళ్లు మనుషులు కాదా? ఈ రాష్ట్రంపై భాజపా నేతలు సవతితల్లి ప్రేమ చూపిస్తున్నారని మండిపడ్డారు. కులగణన చేపట్టి.. ఎస్సీ, ఎస్టీ, బీసీ రిజర్వేషన్లు పెంచాలని కాంగ్రెస్ పార్టీ నిర్ణయం తీసుకుంది. రాజ్యాంగాన్ని మార్చి రిజర్వేషన్లు రద్దు చేయాలని భాజపా కుట్ర చేస్తోంది. 400 సీట్లు గెలిస్తే లోక్‌సభలో మూడో వంతు మెజార్టీతో రిజర్వేషన్లు రద్దు చేస్తారు. రిజర్వేషన్ల రద్దుకు దేశంలోని 50శాతం రాష్ట్రాలు ఆమోదించాలి. అందుకే 8 రాష్ట్రాల్లో ప్రతిపక్ష పార్టీ ప్రభుత్వాలను పడగొట్టి భాజపా ప్రభుత్వాలను ఏర్పాటు చేసుకున్నారు. భాజపాకు ఓటు వేస్తే రిజర్వేషన్ల రద్దుకు ఉపయోగపడుతుంది. కాంగ్రెస్‌కు ఓటు వేస్తే రిజర్వేషన్లు పెంచేందుకు దోహదపడుతుంది' అని రేవంత్‌రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా కెసిఆర్ పైనా విమర్శలు గుప్పించారు. తెలంగాణ సంపదను దోచుకున్నారని అన్నారు. ఆయన, ఈయన కలిసి తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కులగొట్టాలని చూస్తున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో పదేండ్లు కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటుందని ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణకు బీజేపీ గాడిద గుడ్డు ఇచ్చిందని విమర్శించారు. పాలకుర్తి లిఫ్ట్, రామగుండంలో 800 యూనిట్ల పవర్ జనరేషన్, నేతకాని కార్మికులకు కార్పోరేషన్, మంచిర్యాలలో మల్టీస్పెషలిటీ ఆస్పత్రి ఏర్పాటు చేస్తామని తెలిపారు. వంశీని రెండు లక్షల ఓట్ల మెజారిటీతో గెలిపించండని కోరారు. కార్మికుల కోసం కాకా ఎంతో చేశారని అన్నారు. స్పీకర్ పదవికే శ్రీపాదరావు వన్నె తెచ్చారని గుర్తు చేశారు. విలువలతో కూడుకున్న రాజకీయం చేశారని తెలిపారు. కొప్పుల ఈశ్వర్ కు ఓటు అడిగే నైతక హక్కు లేదని ఆరోపించారు.

# ఎమ్మెల్సీగా నామినేషన్ వేసిన తీన్మార్ మల్లన్న

(మొదటి తరువాయి)

కాంగ్రెస్ పార్టీ నుంచి తీన్మార్ మల్లన్న నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా ఆయన గతంలో ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారు. ఏ రాజకీయ నాయకుడు చేయని పని చేసి చూపించారు. తాను రాజకీయాల్లోకి అడుగుపెడితే తన పేరిట, కుటుంబం పేరు మీదున్న ఆస్తులను మొత్తం రాష్ట్ర ప్రభుత్వానికి రాసిచ్చి, పాలిటిక్స్ లోకి వస్తానని గతంలో తీన్మార్ మల్లన్న ప్రకటించారు. శుక్రవారం ఎమ్మెల్సీగా నామినేషన్ వేసే సమయంలో తమ కుటుంబం మొత్తం ఆస్తులను బాండ్ పేపర్ రూపంలో రాష్ట్ర ప్రభుత్వానికి సమర్పించారు. తనపై గతంలో ఎన్ని విమర్శలు వచ్చినా తగ్గలేదు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో తన ఆఫీసుపై దాడులు జరిగినా వెనకడుకు వేయని తత్వం తీన్మార్ మల్లన్నది. తాను మాటల మనిషి కాదని, చేతల మనిషినని నిరూపిస్తూ.. గతంలో ఇచ్చిన మాట మేరకు తన కుటుంబం మొత్తం ఆస్తులను రాష్ట్ర ప్రభుత్వానికి రాసిచ్చారు. తన ఆస్తి పత్రాలను మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ద్వారా ప్రభుత్వానికి అప్పగించాలని భావిస్తున్నట్లు పేర్కొన్న తీన్మార్ మల్లన్న.. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి టైమ్ ఇస్తే పత్రాలు సమర్పిస్తానని తెలిపారు. పారదర్శకంగా రాజకీయాలు చేయాలని భావించి తాను ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు. నామినేషన్ కార్యక్రమంలో మంత్రి కోమటిరెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా భారీ ర్యాలీ నిర్వహించారు. నల్గొండ, ఖమ్మం, వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి గతంలో జరిగిన ఎన్నికల్లో తీన్మార్ మల్లన్న పోటీ చేశారు. కానీ తీన్మార్ మల్లన్న, మరోవైపు ప్రొఫెసర్ కోదండరామ్ ఓట్లు చీల్చారు. కానీ చివరికి అప్పటి అధికార పార్టీ బీఆర్ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థి పల్లా రాజేశ్వర్ రెడ్డి గెలుపొందారు. ఆ ఎన్నికల్లో ఇండిపెండెంట్ అభ్యర్థి తీన్మార్ మల్లన్నకు 1,49,005 ఓట్లు రాగా, గెలిచిన అభ్యర్థి పల్లాకు 1,61,811 ఓట్లు పోలయ్యాయి. సొంతంగా బరిలోకి దిగినా తీన్మార్ మల్లన్నకు గ్రాడ్యుయేట్స్ భారీగానే ఓట్లు వేశారు. కానీ ఏ పార్టీ సపోర్ట్ లేకపోవడంతో కేవలం 3 శాతం ఓట్ల తేడాతో చింతపండు నవీన్ ఆ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటమిచెందారు. అనంతరం మారిన రాజకీయ పరిణామాలతో తీన్మార్ మల్లన్న కాంగ్రెస్ లో చేరారు. కేసీఆర్ ఓటమి కోసం గతంలో పోరాటం చేసిన ఆయనకు కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఛాన్స్ ఇచ్చింది. ఈసారి రెట్టించిన ఉత్సాహంతో తీన్మార్ మల్లన్న బరిలోకి దిగుతున్నారు.

## నేరుగా విచారణకు హాజరవుతా


(మొదటి తరువాయి)

అవకాశం ఉంది. దీంతో.. ఈ విచారణకు నేరుగా హాజరుపరచాలని కోరుతూ కోర్టు అప్లికేషన్ పెట్టుకున్నారు. ఈ కేసులో కవిత అరెస్టైనప్పటి నుంచి నాలుగుసార్లు కస్టడీని రౌస్ అవెన్యూ కోర్టు ధర్మాసనం పొడించింది. కోర్టుకు హాజరైన సందర్భంగా కుటుంబ సభ్యులను కలిసే అవకాశం ఏర్పడింది. అయితే, గతంలో కోర్టులో విచారణకు హాజరైన కవిత.. మీడియాతో మాట్లాడారు. ఈ చర్యపై ట్రయల్ కోర్టు జడ్జి ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో తదుపరి విచారణకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా హాజరుపరిచారు అధికారులు. కానీ, ఈసారి అలా చేయబోనని.. తనను నేరుగా కోర్టుకు హాజరుపరచాలని కోర్టును కోరారు ఎమ్మెల్సీ కవిత. మరి దీనిపై న్యాయస్థానం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందనే తెలియాలి.

## బోనులో చిక్కిన శంషాబాద్ చిరుత

(మొదటి తరువాయి)

టైగర్ రిజర్వ్‌కు తరలించనున్నట్లు అటవీ శాఖ అధికారులు తెలిపారు. చిరుతపులి చిక్కడంతో పరిసర గ్రామాల ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. ఐదు రోజులుగా వీరంతా ప్రాణ భయంతో గడిపారు. చిరుత పూర్తి ఆరోగ్యంగా ఉందని ఎఫ్‌డీవో విజయానందరావు తెలిపారు. గురువారం రాత్రి సుమారు 8 గంటలకు బోనులో చిక్కిందని చెప్పారు. మేక మాంసం ఎర వేయడంతో బోనులోకి వచ్చిందన్నారు. దీన్ని జూకు తరలించి వైద్య పరీక్షలు చేయనున్నట్లు పేర్కొన్నారు. అనంతరం చిరుతను అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ జోన్‌లో వదలనున్నట్లు విజయానందరావు వివరించారు.



## ఎన్నికల వేళ వైఎస్ అవినాశ్‌కు ఊరట



తరంగాలు-హైదరాబాద్, వైఎస్ వివేకా హత్య కేసులో శుక్రవారం కీలక పరిణామం చోటు చేసుకుంది. తెలంగాణ హైకోర్టులో వైఎస్ అవినాష్ రెడ్డికి ఊరట లభించింది. ఆయన బెయిల్ రద్దు చేయాలని దాఖలైన పిటిషన్ ను హైకోర్టు కొట్టేసింది. అవినాష్ రెడ్డి బెయిల్ రద్దు చేయాలని ఈ కేసులో అప్రూవర్ గా మారిన దస్తగిరి తెలంగాణ ఉన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. ఆయన సాక్షులను ప్రభావితం చేస్తున్నారని.. బెయిల్ రద్దు చేయాలని కోరారు. దస్తగిరి తరఫున జై భీమ్ రావ్ భారత పార్టీ అధ్యక్షులు జడ శ్రవణ్ కుమార్ వాదనలు వినిపించారు. ఇరువైపులా వాదనలు విన్న న్యాయస్థానం ఈ పిటిషన్ రద్దు చేస్తూ.. అవినాష్ రెడ్డికి బిగ్ రిలీఫ్ ఇచ్చింది. ఈ క్రమంలో ఎన్నికల వేళ ఆయనకు భారీ ఊరట దక్కింది. అలాగే, ఇదే కేసులో అవినాష్ తండ్రి వైఎస్ భాస్కర్ రెడ్డికి బెయిల్ మంజూరు చేసింది. ఇక, ఉదయ్ కుమార్ రెడ్డి, సునీల్ కుమార్ యాదవ్ బెయిల్ పిటిషన్ ను కోర్టు కొట్టేసింది. కాగా, వివేకా హత్య కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న అవినాష్ రెడ్డికి తెలంగాణ హైకోర్టు ముందస్తు బెయిల్ మంజూరు చేసిన విషయం తెలిసిందే. ఈ నిర్ణయాన్ని సవాల్ చేస్తూ దస్తగిరి కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు.

తరంగాలు Tharangalu Daily News Paper

# వరంగల్ పట్టణంలో కాంగ్రెస్ ప్రచారబాధ్యతను భుజానికెత్తుకున్న మహమ్మద్ ఆయ్యూబ్







**వరంగల్ జిల్లా బ్యూరో తరంగాలు**
వరంగల్ పార్లమెంటు పరిధిలోని వరంగల్ తూర్పు నియోజకవర్గం లో ప్రతిసారి లాగే దేశాయిపేట లో 13 డివిజన్ లోని ఓయాసి స్కూల్ యజమాని దళిత రత్న డాక్టర్ పరంజ్యోతి ఇంటి నుండి స్కూల్ నుండి కొండ దంపతులు ఆదేశానుసారం శుక్రవారం ఇంటింటికి ప్రచారం ప్రారంభించడం జరిగింది. దేశంలో రాహుల్ గాంధీని ప్రధాని చేయాలనే అంతిమ లక్ష్యంగా కష్టపడి పని చేయాల్సిన అవసరం ఉంది అదేవిధంగా ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీల రిజర్వేషన్లను రద్దు చేయాలనుకునే ప్రధాని మోడీని బిజెపి పార్టీని కూకటి వేళ్లతో పెగలించాల్సిన అవసరం ఎంతైనా భారతదేశానికి అవసరం రానున్న రోజుల్లో భారతదేశ సార్వభౌమాధికారానికి లౌకిక వాదానికి వ్యతిరేకి అయిన బిజెపి పార్టీని ఓడించకపోతే దేశం యొక్క మనుగడకే ప్రమాదం ఏర్పడే సూచనలు కనపడుతున్నాయి ఇందుకై ప్రతి కాంగ్రెస్ పార్టీ కార్యకర్త భారతదేశ పౌరుడు ఆలోచించాల్సిన అవసరం ఎంతైనా ఉంది మోడీ 10 ఏళ్ల పరిపాలనలో గుజరాత్ ఆదాని అంబానీలకే తప్ప ఎవరికీ కూడా మేలు జరగలేదు మోడీ గారు ప్రతినిత్యం హిందూ అని జపిస్తా ఉంటారు గడిచిన 10 ఏళ్లలో ఏ హిందువునైన కోటీశ్వరుని చేసిండా చి న్న జాతులు ఉన్న భారతదేశంలో నిత్యవసర సరుకుల రేట్లు పెంచి సామాన్యుని జీవితాన్ని దుర్భరపాలు చేసింది వాస్తవం కాదా మతాల పేరిట మారణ హెూమాన్ని సృష్టిస్తూ పదేళ్ల పరిపాలన కొనసాగింది దేవుడి పేరుతో దేశాన్ని అధోగతి పాలు చేసింది వాస్తవం కాదా పై విషయాలన్నీ వివరిస్తూ రాష్ట్ర కార్యదర్శి మహమ్మద్అయూబ్ డివిజన్ అధ్యక్షులు బొట్ల ప్రసాద్ క్యాతం శీను సామల భాస్కర్ ఏలియా మధు రాజశేఖర్ సంజయ్ శీనన్న సునీత శోభక్క ప్రమీలవ్వ శ్రీలత ప్రభావతి వినోద చైతన్య లక్ష్మి రజిత పద్మ ఎలిసా మౌనిక తదితరులు పాల్గొన్నారు.

# పాలకుర్తి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా ప్రపంచ పత్రికా స్వేచ్ఛ దినోత్సవం





**తరంగాలు / పాలకుర్తి**
ప్రపంచవ్యాప్తంగా పత్రికా స్వేచ్ఛ పరిరక్షణకు, పత్రికా స్వేచ్ఛపై అవగాహన కల్పించటానికై ఈ ప్రపంచ పత్రికా స్వేచ్ఛ దినోత్సవం జరుపుకుంటామని పాలకుర్తి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు గూడూరు లెనిన్ అన్నారు. దీనిలో భాగంగా పాలకుర్తి ప్రాధమిక ఆరోగ్య కేంద్రం లో పత్రికా స్వేచ్ఛ దినోత్సవాన్ని పురస్కరించుకొని రోగులకు పండ్ల పంపిణి చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో గౌరవ అధ్యక్షుడు మాసంపల్లి నాగయ్య, ప్రధాన కార్యదర్శి చేరిపల్లి అశోక్, కమ్మగాని నాగన్న, బండిపల్లి మధు, కొండపల్లి కుమారస్వామి, గాదెపాక కిరణ్, కొత్తకొండ వాసు, వన్నాల ధనుంజయ, అబ్బోజ్ యాకస్వామి, తూటి పర్శరాములు, గజ్జి సంతోష్ కుమార్, కమ్మగాని వెంకన్న, హాస్పిటల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.


# బిజెపిలో చేరిన లక్ష్మీపురం గ్రామ కాంగ్రెస్ కార్యకర్తలు



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో**
ఖమ్మం జిల్లా మధిర నియోజకవర్గం బోనకల్లు మండలం లక్ష్మీపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు బైన్ని నాగేశ్వర్ రావు, పులుసు రవి, తూటికుంట గ్రామానికి చెందిన సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు పాపినేని మోహనరావు, గార్లపాడు గ్రామానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ తాతా రామచంద్ర రావు, అనుచరులు భారతీయ జనతా పార్టీ సిద్ధాంతలకు ఆకర్షితులై ఖమ్మం లోక్ సభ భాజపా అభ్యర్థి తాండ్ర వినోద్ రావు, జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ సమక్షంలో బీజేపీ లో చేరారు. ఈ సందర్భంగా కాంగ్రెస్, సిపిఎం నాయకులు మాట్లాడుతూ దేశంలో ఇప్పటివరకు ఎంతోమంది ప్రధానులు అయ్యారు కానీ కేవలం పది సంవత్సరాల కాలంలో భారతదేశం ప్రపంచంలో అన్నిదేశాలకు ఒక ఆదర్శంగా నిలిచిందంటే అది కేవలం నరేంద్ర మోదీ వల్లనే అన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో భాజపా అభ్యర్థి తాండ్ర వినోద్ రావు గెలుపును ఆపడం ఎవరి తరం కాదన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు గుగులోత్ నాగేశ్వర్ రావు, మండల అధ్యక్షులు వీరపనేని అప్పారావు తదితర నాయకులు పాల్గొన్నారు..

# అదనపు ఈవీఎంల సప్లమెంటరీ రాండమైజేషన్

**-జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారిణి పి.ప్రావీణ్య...**







**వరంగల్ జిల్లా బ్యూరో తరంగాలు**
రాజకీయ పార్టీ ప్రతినిధుల సమక్షంలో ఆదనవు ఈవీఎం ల సప్లమెంటరీ రాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేశామని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారిణి పి.ప్రావీణ్య పేర్కొన్నారు. లోకసభ ఎన్నికల నేపధ్యంలో వరంగల్ పార్లమెంట్ స్థానానికి 42 మంది పోటీలో ఉన్నందునఎన్నికల సంఘం కేటాయించిన ఆదనవు ఈవీఎం లకు నియోజక వర్గాల వారీగా వరంగల్ తూర్పు, వర్ధన్నపేటలోని పోలింగ్ కేంద్రాలకు 3 బియులు, నర్సంపేట కు 3 బియు ల చొప్పున బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యునిట్లు,వి.వి.ప్యాట్ల సప్లమెంటరీ రాండమైజేషన్ ను ఈ ఎం ఎస్ వారు రూపోందించిన సాఫ్ట్ వేర్ ను వినియోగిస్తూ ఆన్లైన్ లో జిల్లా ఎన్నికల అధికారి శుక్రవారం ఎన్నికల సహాయ రిటర్నింగ్ అధికారులు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని106 వరంగల్ తూర్పు,107 వర్ధన్నపేట, 103 నర్సంపేట అసెంబ్లీ నియోజకవర్గాలకు 792 పోలింగ్ కేంద్రాలకు సంబంధించి మొత్తం బ్యాలెట్ యూనిట్లు 2615 బియు లు అవసరముండగా మొదటి రాండమైజేషన్ ద్వారా 988, సప్లమెంటరీ రాండమైజేషన్ ద్వారా 1627బియు లు, మొదటి రాండమైజేషన్ ద్వారా 988, కంట్రోల్ యూనిట్స్ (125 శాతం), మొదటి రాండమైజేషన్ ద్వారా వివి ప్యాడ్స్ (140 శాతం) 1108 లను ఎన్నికల నిబంధనల మేరకు కేటాయించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ జి. సంధ్యా రాణి,ఆర్డీఓలు కృష్ణవేణి, సిదం దత్తు, ఎన్నికల పర్యవేక్షకులు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు ఇవి శ్రీనివాస్, అమరెందర్ రెడ్డి, ఇండ్ల నాగేశ్వరరావు, ఫైజోద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# కష్టపడి చదివే పేద పిల్లలకు అండగా ఉంటా

**-డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ..**



**తరంగాలు ప్రతినిధి/హనుమకొండ**
కోమటిపల్లి గ్రామానికి చెందిన పేద విద్యార్థిని పోగుల సంయుక్త జేఈఈ పరీక్షలో మంచి మార్కులు సాధించిన సందర్భంగా డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ విద్యార్థినికి అభినందనలు తెలియజేసి శాలువాతో సత్కరించారు. అనంతరం రామకృష్ణ మాట్లాడుతూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చదువే మనల్ని ముందుకు నడిపిస్తుంది అని ,చదివే అన్నిటికీ మూలాధారం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చూపించిన బాటలో ప్రతి ఒక్క విద్యార్థి,విద్యార్థినులు నడవాలని సూచించారు. చదవాలని ఉన్న ఇంట్లో ఉన్న ఆర్థిక ఇబ్బందుల వల్ల చదవలేక పోతున్నా... చదవాలన్న పట్టుదల ఉన్న ప్రతి ఒక్క విద్యార్థులకు రామకృష్ణ చారిటబుల్ ట్రస్టు ద్వారా ఎస్సీ ,ఎస్టీ ,బీసీ ,మైనార్టీ వర్గాల వారికి తోడుంటానని డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ తెలియజేశారు.

# పోలింగ్ కేంద్రాల వద్ద మౌలిక సదుపాయాలు కల్పించాలి

**-జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య..**
**-వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా ఎంపిడిఓ లతో ఏర్పాట్ల పై సమీక్ష...**







**వరంగల్ జిల్లా బ్యూరో తరంగాలు**
ఈ నెల 13వ తేదీన జరగనున్న పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా పోలింగ్ కేంద్రాల వద్ద కనీస సదుపాయాల కల్పన త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. శుక్రవారం వరంగల్ జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జూమ్ మీటింగ్ ద్వారా జిల్లాలోని మండలాల ఎంపీడీవోలు, తహసీల్దార్లు, ఎంపీఓలు, సెక్టార్ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, వైద్యాధికారులు, ఐసిడిఎస్ సూపర్వైజర్లతో పోలింగ్ కేంద్రాల వద్ద కనీస సదుపాయాల ఏర్పాట్లపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయా మండలాల పరిధిలోని పోలింగ్ కేంద్రాలలో తాగునీరు, విద్యుత్ లైట్లు, పారిశుద్ధ్య నిర్వహణ, షేడ్ నెట్ల ఏర్పాటు , ఫ్యాన్లు, పోలింగ్ సిబ్బందికి భోజన, వైద్య సేవలు, తదితర సదుపాయాల కల్పనపై అధికారులను కలెక్టర్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. మే 10 నాటికి అన్ని ఏర్పాట్లను సిద్ధం చేసి ఉంచాలని అన్నారు. ఈనెల 5వ తేదీ లోగా ఓటరు సమాచార చిటిల పంపిణీ వంద శాతం పూర్తి చేయాలని కలెక్టర్ ప్రావీణ్య ఆదేశించారు. పోలింగ్ కేంద్రాల వద్ద వయోవృద్ధులు, దివ్యాంగులకు సరైన ఏర్పాట్లను పూర్తి చేయాలన్నారు. వేసవి దృష్ట్యా పోలింగ్ కేంద్రాల వద్ద నీడ, త్రాగునీరు, వైద్య సేవలతో పాటు ఓఆర్ఎస్ ప్యాకెట్లు సిద్ధంగా ఉంచాలన్నారు. సెక్టార్ అధికారులు పోలింగ్ కేంద్రాలలో ఏర్పాట్లను పోలింగ్ కు ముందే పరిశీలించాలని అన్నారు. ఈ సమావేశంలో డిఆర్డిఓ కౌసల్య దేవి, డిపిఓ కల్పన, డిఎంహెచ్వో డాక్టర్ వేంకట రమణ, ఇతర నోడల్ అధికారులు కలెక్టరేట్ పర్యవేక్షకులు చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# పగిడిపల్లి నాగేశ్వరరావు ఇంటికి కరెంట్ ఇవ్వండి



తరంగాలు //ఖమ్మం టౌన్ //
ఖమ్మం నగరం లోని రామచంద్రయ్య ప్రాంతం లోని పగిడి పల్లి నాగేశ్వరావు ఇంటికి కరెంట్ కనెక్షన్ ఇవ్వాలని తెలంగాణా ఉద్యమ కారుల ఫోరం రాష్ట్ర స్టీరింగ్ కమిటీ చైర్మన్ డాక్టర్ కె వి. కృష్ణా రావు డిమాండ్ చేశారు. శుక్ర వారం ఖమ్మం లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్ ఎస్ పి టేకుల పల్లి 2 కాల్వ ల ప్రాంతం పై ( రామచంద్రయ్య నగర్ ) గుడిసెలు వేసుకుని పేదలు జీవిస్తున్నారని , ఆ పేద ప్రజలకు మౌళిక వసతులు కల్పించాలి అన్నారు. కరెంట్ మీటర్ ఉండగా విద్యుత్ అధికారులు ఎలాంటి నోటీసులు జారి చేయకుండా ఆ మీటర్ నూ తొలగించడం తో... ఈ వేసవిలో కరెంట్ లేకపోవడం మూలంగా వారు తీవ్రఇబ్బందులు ఎదుర్కొంటున్నా అదికారులు పట్టించు కొక పోవడం దారుణమన్నారు. ఉద్యమ కారులు రాంబాబు, బాసాటి మాట్లాడుతూ అధికారుల వైఖరి సంజసంగా లేదని చెప్పారు. కరెంట్ మీటర్ ఉండగా తొలగించడం ఎందుకని ప్రశ్నించారు. తొలగించిన తరువాత మీటర్ పెట్టడానికి అభ్యంతరాలు ఎందుకు అన్నారు. ఎస్ సి, ఎస్టీ , బీసీ ముస్లిం మైనార్టీ ప్రజా సంఘాల ఐక్యవేదిక జిల్లా కన్వీనర్ భూక్యా ఉపేంద్ర బాయి , లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాణోతూ బద్రు నాయక్ మాట్లాడుతూ నాగేశ్వరరావు ఇంటి కరెంట్ కనెక్షన్ ను పునరుద్ధరించాలని సూచించారు , రజక సంఘం నాయకుడు రేగళ్ల సీతారాములు లు మాట్లాడుతూ కరెంట్ మీటర్ ను తొలగించి తప్పు చేసిన అధికారులు తమ తప్పును సరి చేసుకునేందుకు మరో అవకాశం గా వెంటనే తొలగించిన స్థానంలోనే కరెంటు మీటర్ను తక్షణం బిగించాలని డిమాండ్ చేశారు. ఈ విలేకరుల సమావేశంలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ పైసల ఐక్యవేదిక చైర్మన్ షేక్. నజీమా , దామల రవి తదితరులు పాల్గొన్నారు.

# మాజీ సీఎం కెసిఆర్ మతిమరుపు మాటలు

-జిల్లాల కుదింపు రేవంత్ రెడ్డి అన్నారా.
- విషపు ప్రచారంతో అందలం ఎక్కలేరు.
-మహబూబాబాద్ జిల్లా రద్దు అంటూ మతిభ్రమించే కెసిఆర్ మాయలోడి మాటలు నమ్మొద్దు
-తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర మాజీ అధికార ప్రతినిధి



తరంగాలు / మహబూబాబాద్
తెలంగాణ రాష్ట్రంలో జిల్లాలు రద్దు చేస్తున్నారని అంటూ మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ మతిభ్రమించి మాట్లాడటం అయన రాజకీయ పరిపక్వతకు తగింది కాదని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర మాజీ అధికార ప్రతినిధి డి. వై. గిరి అన్నారు. మహబూబాబాద్ పట్టణంలో జరిగిన కెసిఆర్ రోడ్ షో కార్నర్ మీటింగ్ లో కాంగ్రెస్ పార్టీపై చేసిన ఆరోపణలు కేవలం కెసిఆర్ తన అధికార దాహం కోసం మాట్లాడినవేనని విమర్శించారు. మహబూబాబాద్ జిల్లా త్వరలో రద్దు అవుతుందంటూ పదే, పదే జనాన్ని రెచ్చగొట్టడం కెసిఆర్ అవివేకం అన్నారు. వెన్నరం కాలువలు త్రవ్వింది కాంగ్రెస్ పార్టీ అని దానిలో కాళేశ్వరం ఎత్తిపోతల పథకం ద్వారా నీళ్లు ఇచ్చి ఆయా కాలువలు త్రవ్వింది నేనే అంటూ ప్రజలను తప్పు త్రోవ పట్టించడం కెసిఆర్ మాయల మారాఠి అని అర్థం అయిందని డి. వై. గిరి అన్నారు. సెంటిమెంట్ విషయాలతో జనాన్ని రెచ్చగొట్టుడు, మసీపూసి మారేడు కాయ అని నమ్మించుడు కెసిఆర్ కి వెన్నతో పెట్టిన విద్య అని అయన విమర్శించారు. తెలంగాణ ఉద్యమకాలంలో తెలంగాణ 17 జిల్లాల డిక్లరేషన్ ఇచ్చినప్పుడు నేను కెసిఆర్ తోనే తాను ఉన్నాని, తెలంగాణ వచ్చాక తన జిమ్ముక్కుల కోసం ఇబ్బడి మబ్బిడిగా జిల్లాలు ఇచ్చి పాలన అస్తవ్యష్టం చేసింది కెసిఆర్ కాదా... కేంద్రం జిల్లాల గుర్తింపు, ఐఏఎస్ ల, ఐపీఎస్ కేటాంపులు లేకున్నా డివిజనల్ ఆర్. డి. ఓ, డీఎస్పీల స్థాయి ఉన్న వాటిని జిల్లాలు చేసి ఐఏఎస్, ఐపీఎస్ స్థాయి ఎస్పీలు, కలెక్టర్ లు విధులు నిర్వహించే స్థానాలలో ప్రమోషన్ లు ఇచ్చి నాన్ క్యాడర్ ఐఏఎస్, ఐపీఎస్ లతో తన ఇష్టం వచ్చినట్లు పాలన చేసింది కెసిఆర్ కాదా అని ఆయన ప్రశ్నించారు. డి. బి. ఎం 48 వెన్నవరం, డి. బి. ఎం. 68 తల్లంపాడు, డి. బి. ఏం 78 మోరాంచ ఉప కాలువలు, ఎస్.ఆర్.ఎస్పీ కాకతీయ కాలువలు త్రవ్వింది కాంగ్రెస్ ప్రభుత్వమని, బడా బహుళార్ధక ప్రాజెక్టులు కట్టింది కాంగ్రెస్ ప్రభుత్వాలని ముఖ్యమంత్రిగా పని చేసిన కెసిఆర్ కి తెలియదా అని డి. వై. గిరి ఏద్దేవా చేశారు. కరెంట్ మోటార్లతో నీళ్లు ఎత్తి పోసే ఎత్తి పోతల పథకాన్ని కాళేశ్వరం ప్రాజెక్టు అని ప్రజలను నమ్మించి కోట్ల రూపాయలు అవినీతి సొమ్ము దండుకున్న కెసిఆర్ ఆ ప్రాజెక్టు నిర్మాణం ఎలా చేసాడో... ఎలా నిర్మించాడో ప్రజలకు తెలుసనీ ఆయన చెప్పారు. కుంగిన డ్యామ్ ఆయా పనులు చేసేందుకు రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ ప్రభుత్వం మొత్తం నీళ్లు తీసి డ్యామ్ పనులు చేపించి వచ్చే సీజన్ లో వ్యవసాయం కోసం నీళ్లు ఇచ్చే పనిలో ఉంటే, మీ కాలువల్లో నీళ్లు వచ్చాయా లేదే... అంటూ ప్రజలకు తప్పుడు సాంకేతలు ఇస్తున్న కెసిఆర్ మాయ మాటలు మానుకుంటే మంచిదని కాంగ్రెస్ పార్టీ హెచ్చరిస్తుంది. కెసిఆర్ ప్రభుత్వం నూతన మహబూబాబాద్ జిల్లాను వ్యతిరేకించినప్పుడు జిల్లా స్థాయి ఉద్యమం చేసి కెసిఆర్ మెడలు వంచి జిల్లాని తెచ్చుకుంది ఇక్కడి ప్రజలేనని, డోర్నకల్, మహబూబాబాద్ నియోజకవర్గాల్లో మహబూబాబాద్ జిల్లా కోసం ప్రజా పోరాటం చేసింది కాంగ్రెస్ పార్టీ తరపున మేమే అని, రెండు బజార్లు లేని మహబూబాబాద్ ని జిల్లా చేయాలా అని అప్పటి ఉమ్మడి జిల్లా కలెక్టర్ కరుణని హేళనగా మాట్లాడింది కెసిఆర్ యేనని, అటువంటి కెసిఆర్ జిల్లాలు రద్దు చేస్తున్నారని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని, రేవంత్ రెడ్డి పైన అవాకులు, చెవాకులు పేలడం మానుకోవాలని డి. వై. గిరి అన్నారు. మహబూబాబాద్ పార్లమెంట్ పరిధిలో ఆశ్రమ పాఠశాలలు, జాతీయ రహదారులు, పలు రైలు హల్ టింగ్స్, మోడల్ స్కూల్స్, పేదల ఉచిత రైలు ప్రయాణాలు???? తెచ్చి ఇప్పించి, తెలంగాణ రాష్ట్రం కోసం పార్లమెంట్ లో నినదించిన మాజీ కేంద్ర మంత్రి, ప్రస్తుత కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థి బలరాం నాయక్ ని మించిన అభివృద్ధి ప్రస్తుత సిట్టింగ్ ఎంపీ మాలోత్ కవిత ఏం చేసిందో ప్రజలకు వివరించి ఓట్లు అడగాలని కాంగ్రెస్ పార్టీ సవాల్ చేస్తుందని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఖజానా ఖాళీ చేసి పెట్టిందే కాకుండా లక్షలాది రూపాయల కోట్ల అప్పులు చేసి ప్రజలపై రుద్ది 3 నెలల్లోనే కాంగ్రెస్ ప్రభుత్వం ఏమి చేసింది అంటున్న కెసిఆర్ కి తెలంగాణ ప్రభుత్వం పెన్షన్ల పెంపు, రైతు బంధు గురించి మార్చి నెలలో బడ్జెట్ లో ప్రవేశ పెట్టిన విషయం అసెంబ్లీకి పోనీ కెసిఆర్ కి తెలియకపోవచ్చని, కనీసం ఆయన అల్లుడు, కొడుకునైనా తెలుసుకొని మాట్లాడితే కెసిఆర్ బాగుండేదని డి. వై. గిరి చెప్పారు. బడ్జెట్ అయిపోయి ఏప్రిల్ నెలలో పెన్షన్లు, రైతు బంధు పెంపు ఇచ్చే లోపున పార్లమెంట్ ఎన్నికలు వచ్చి ఆగిపోయింది ప్రజలు గ్రహించాలని, కెసిఆర్ గారడి మాటలు ప్రజలు నమ్మొద్దని కాంగ్రెస్ పార్టీ కోరుతుందని, ఈ మేరకు పార్టీ శ్రేణులు క్షేత్ర స్థాయిలో కెసిఆర్, బి. ఆర్. ఎస్ కుట్రలు బయట పెట్టి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ఈ పార్లమెంట్ ఎన్నికలల్లో గెలిపించాలని ఆయన కోరారు.

# ప్రజా సంక్షేమం కోసం కాంగ్రెస్





తరంగాలు ప్రతినిధి/వరంగల్
కాంగ్రెస్ పార్టీ ప్రజా సంక్షేమం కోసం పాటుపడుతోందని , బీజేపీ మాత్రం ఆదాని,అంబానీల కోసం పనిచేస్తారని వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి డా. కడియం కావ్య అన్నారు. శుక్రవారం వరంగల్ ఓసిటీ గ్రౌండ్ తో పాటు వరంగల్ ఫోర్ట్ గ్రౌండ్‌లో వాకర్లతో కడియం కావ్య ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఉదయాన్నే కాంగ్రెస్ అభ్యర్థి డా. కడియం కావ్య గ్రౌండ్ వద్దకు వెళ్లి వాకర్ల్లు, ఎంప్లాయిస్, రిటైర్డ్ ఎంప్లాయిస్, సీనియర్ సిటిజన్లు, యువతను కలిశారు. వారితో కలిసి వాకింగ్ చేశారు. క్రికెట్ ఆడి క్రీడాకారుల్లో ఉత్సాహాన్ని నింపారు. అనంతరం అక్కడి కూరగాయలు అమ్మే వ్యాపారులతో ముచ్చటించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ అభ్యర్థి డా. కడియం కావ్య మాట్లాడుతూ... దేశంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు కావడం ఖాయమని, రాహుల్ గాంధీ నేతృత్వంలో పాంచ్ గ్యారెంటీలను అమలు చేసి తీరుతామన్నారు. ఎంపీగా తనను ఆశీర్వదిస్తే ఈ ప్రాంతాన్ని అభివృద్ధి పథంలో నడిపించుకుందామని స్పష్టం చేశారు. యువత ఆలోచించి కాంగ్రెస్ పార్టీకి ఓటేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో స్థానికప్రజా



ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బన్ని దేవి మల్లు ని సన్మానించిన ఎంగలి ప్రసాద్



తరంగాలు-ఆమనగల్లు
నాగర్ కర్నూల్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి మల్లు రవి భార్య శ్రీమతి రాజా బన్సి దేవి ఆయనకు మద్దతుగా అమనగల్లు లో ప్రచారం నిర్వహించారు ప్రచార నిమిత్తం అమనగల్లు కి వచ్చిన ఆమెను ఐఎన్టియుసి జిల్లా అధ్యక్షులు ఎంగలి ప్రసాద్ ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా ఆమె వెంట పార్టీ ప్రచారంలో పాల్గొన్న హస్తం గుర్తుమీద ఓట్ వేసి మల్లు రవి ని భారీ మెజారిటీ తో గెలిపించాలని వారు కోరారు.

# డబులార్ ట్యాక్స్ వ్యాఖ్యలు దారుణం

-లేనిపోని ఆరోపణలు చేయడం ప్రధానికి తగదు
-మోడీ ఆరోపణలపై మంత్రి కోమటిరెడ్డి వ్యాఖ్య



తరంగాలు-నల్లగొండ,
కాంగ్రెస్ సర్కార్ డబుల్ ట్యాక్స్ అంటూ ప్రధాని మోడీ చేసిన వ్యాఖ్యలపై మంత్రికోమటిరెడ్డి మండిపడ్డారు. తెలంగాణ ప్రభుత్వంపై అనవసర అభాండాలు వేయడం తగదన్నారు. తము పారదర్శకంగా పాలన చేస్తుంటే విమర్శలు చేయడం ప్రధాని లాంటి వారికి తగదన్నారు. ప్రధానమంత్రి అండ్ 5 ఎడిటర్స్ టీవీ9 ప్రోగ్రాంలో తెలంగాణ ప్రభుత్వంపై ప్రధాని మోదీ సంచలన ఆరోపణలు చేశారు. అవినీతి విషయంలో కాంగ్రెస్, బీఆర్‌ఎస్‌లకు గోల్డ్, సిల్వర్ మెడల్స్ వస్తాయన్నారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి తనను బడే భాయ్ అంటున్నారన్న మోదీ.. పెద్దల నుంచి మంచి విషయాలు నేర్చుకోవాల్సి ఉంటుందన్నారు. కాంగ్రెస్ సర్కారు తెలంగాణలో డబులార్ ట్యాక్స్ వసూలు చేస్తోందని ఆరోపించారు. ప్రధాన మంత్రి మోదీ వ్యాఖ్యలపై మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి స్పందించారు. రాష్ట్రంలో డబులార్ ట్యాక్స్ లేదని.. ఈ విషయంలో మోదీ మాటల్లో నిజం లేదన్నారు. కాంగ్రెస్ సర్కారు తెలంగాణ రాష్ట్రంలో నిజాయితీ పాలన అందిస్తోందన్నారు. దేశంలో అదానీ, అంబానీ కోసం డబుల్ ఏ ట్యాక్స్ నడుస్తోందని ఆరోపించారు. లోక్‌సభ ఎన్నికల్లో తెలంగాణలో కాంగ్రెస్ అత్యధిక సీట్లు గెలుచుకోబోతోందని.. అందుకే మోదీ ఈ రకంగా మాట్లాడారని ఆరోపించారు. లోక్‌సభ ఎన్నికల్లో రెండో స్థానం కోసం బీజేపీ, బీఆర్ఎస్ పోటీపడుతున్నాయని అన్నారు. పార్లమెంటు ఎన్నికల తర్వాత రాష్ట్రంలో ప్రాంతీయ పార్టీలకు తావు ఉండదని అన్నారు.

# జిల్లాకు కేటాయించిన బ్యాలెట్ యూనిట్ల రాండమైజేషన్ పూర్తి

-జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ ప్రియాంక అల



తరంగాలు //భద్రాద్రి //
శుక్రవారం కొత్తగూడెం ఆర్డీవో కార్యాలయంలో జిల్లాకు కేటాయించిన బ్యాలెట్ యూనిట్ ల రాండమైజేషన్ పూర్తి చేయడం జరిగిందని జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ ప్రియాంక అలా తెలిపారు. జిల్లాకు కేటాయించిన 1931 బ్యాలెట్ యూనిట్లు కురాజకీయ పార్టీ నాయకులసమక్షంలో రాండమైజేషన్ పూర్తి చేశామని ఆమె తెలిపారు. పినపాక (110) నియోజకవర్గం కి 312, ఇల్లందు (111) నియోజకవర్గ కు 302, కొత్తగూడెం (117) నియోజకవర్గం కు 632, అశ్వరావుపేట(118) నియోజకవర్గం కు 460, భద్రాచలం(119) నియోజకవర్గం కు 225 బ్యాలెట్ యూనిట్లు కేటాయించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్, కొత్తగూడెం ఆర్డీవో మధు, కొత్తగూడెం తాసిల్దార్ పుల్లయ్య,ఎలక్షన్ డిప్యూటీ తాసిల్దార్ రంగ ప్రసాద్, ఎలక్షన్ సెల్ సిబ్బంది నవీన్, కాంగ్రెస్ పార్టీ నుంచి లక్ష్మణ్ అగర్వాల్, భారతీయ జనతా పార్టీ నుంచి నోముల రమేష్, ఆప్ పార్టీ నుంచి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## స్వతంత్ర అభ్యర్థి చందా,లింగయ్య దొర ని గెలిపించండి



తరంగాలు/వెంకటాపురం:- శుక్రవారం నాడు వెంకటాపురం మండలంలో ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నందు గోండ్వానా సంక్షేమ పరిషత్ జిల్లా అధ్యక్షులు రేగ గణేష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కనితి వెంకటకృష్ణ పాల్గొని మాట్లాడుతూ మహబూబాబాద్ పార్లమెంటు ఎస్టీ రిజర్వుడ్ స్థానంలో ఆదివాసి సంఘాలు బలపరిచిన స్వతంత్ర అభ్యర్థి చందా లింగయ్య దొర గుర్తు కత్తెర ఆదివాసీలలో ఒక పెద్ద తరహా వ్యక్తి ఎన్నో అనుభవజ్ఞులు అయిన మాజీ ఎమ్మెల్యే మరియు మాజీ జడ్పీ చైర్మన్గా పదవులు చేసిన అనుభవంతో ఆదివాసుల అస్తిత్వం కోసం మరియు ఏజెన్సీలో ఎస్ ఎస్టి బి సి మైనార్టీ బలహీన బడుగు వర్గాల కోసం ఎన్నోసేవలందించారని కొనియాడారు మహబూబాబాద్ పార్లమెంటులో గత మూడు పర్యాయాలు వలస వచ్చిన లంబాడీలకే అని రాజకీయ పార్టీలు టికెట్లు కేటాయించి ఆదివాసులతో ఓట్లు వేయించుకొని మొఖం సాటారని ఆరోపించారు అభివృద్ధి పేరుతో ఇప్పుడు మళ్లీ అన్ని రాజకీయ పార్టీలు లంబాడాలను వెనకేసుకుని గ్రామాలలోకి వస్తున్నారని అలాంటి లంబాడాలకు ఆదివాసులు ఓటు వేయకుండా నిజమైన కోయ జాతికి చెందిన చందా లింగయ్య దొర గుర్తు కత్తెర ఈ యొక్క గుర్తుపై ఓట్లు వేయాలని ఆదివాసి సమాజానికి పిలుపునిస్తున్నాం. ఈ యొక్క కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు చింత మోహన్ జిల్లా నాయకుడు మట్టి రమేష్ తదితరులు పాల్గొన్నారు

## కడియం కావ్యచేతి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలి

**-ఎంపీపీ కందగట్ల కళావతినరహరి**

తరంగాలు /సంగెం

సంగెం ఊర చెరువులోపని చేస్తున్న ఉపాది హామీ పథకం కూలీల వద్దకు పోయి ప్రచారం చేసి కడియం కావ్య చేతి గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతోగెలిపించాలని ఎంపీపీ కందగట్ల కళావతి నరహరి కోరారు.ఎంపీపీ కళావతి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వము 2006 సంవ" లో జాతీయ ఉపాది పథకం ను ప్రారంభించారు అని అన్నారు. కాంగ్రెస్ లోకసభ మ్యానిఫెస్టోలో పంచ్ న్యాయ్ 25 గ్యారంటీస్ కాంగ్రెస్ గ్యారంటీ కార్డ్ రిలీస్ చేసారు. పాంచ్ న్యాయ్ లో 1. నారీ న్యాయ్ లో పేద కుటుంబ మహిళకు సంవ" మునకు 1 లక్ష ఉచితంగా ఇస్తారు.శ్రామిక న్యాయంలో జాతీయఉపాది హామీ కూలీలకు మరియు దేశంలోని కూలీలకు జాతీయ రోజువారివేతనం 400రూపాయలు చేస్తారు అని అన్నారు.యువ న్యాయం మరియు రైతు న్యాయం, సామాజిక న్యాయం కుల గణన చేసి అన్ని వర్గాలకు ఆర్థిక సమానత్వం కల్పిస్తారు అని అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నుండి మన



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిగారు మన పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి గారు మహిళలకు ఉచిత సౌకర్యం, 500 కు గ్యాస్ సిలిండర్, 0 కరెంట్ బిల్స్ 200 యూనిట్స్ వరకు,ఆరోగ్యశ్రీ 10లక్షలకు పెంపు చేసినారు, ఆగస్టు 15 తారీకు లోపు రైతు లందరి 2 లక్షల రుణ మాఫీ ఒకేసారి చేస్తాము అని మాట ఇచ్చినారు, కావున డాక్టర్ కడియం కావ్య చేతి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలి అని అన్నారు, ఏ కార్యక్రమంలో ఎంపీటీసీ మెట్టుపల్లి మల్లయ్య, మండల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అగపాటి రాజు, గుండేటి రాజు ఎస్సీ సెల్ కాంగ్రెస్ మండల్ యూత్ అధ్యక్షులు, కాంగ్రెస్ నాయకులు మునుకుంట్ల మోహన్, పులి సాంబయ్య , మునుకుంట్ల కోటి, కెదసి సునీల్ , గుండేటి రాజేష్ , గుండేటి శ్రీకర్, ఉండిలా మల్లికార్జున్, నల్లతీగల రవి,మునుకుంట్ల శ్రీను, ఎండీ రియాజ్, మెట్టుపల్లి బాబు పోల్గొన్నారు.

## రఘురాం రెడ్డిని ఆదరించి.. కాంగ్రెస్ కే జై కొడదాం

**-సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి**
**-అందరికీ లబ్ధి కలిగేలా పథకాల అమలు: పొంగులేటి ప్రసాద్ రెడ్డి**
**-పెనుబల్లిలో కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రోడ్ షోకు విశేష స్పందన**

తరంగాలు ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం జిల్లా పెనుబల్లి

ప్రజాసేవ కోసం లోక్ సభకు పోటీ చేస్తున్న కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రామ సహాయం రఘురాం రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించుకుందామని సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి అన్నారు. శుక్రవారం పెనుబల్లి మండల కేంద్రంలోని వీ ఎం బంజర రింగ్ సెంటర్ లో అభ్యర్థి రఘురాం రెడ్డి తో కలిసి రోడ్ షో నిర్వహించారు. మండలంలోని వివిధ గ్రామాల నుంచి ప్రజలు విశేషంగా తరలివచ్చి సాదర స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాఘమయి మాట్లాడుతూ.. బీ ఆర్ ఎస్ ను ప్రజలు నమ్మే పరిస్థితి లేదని విమర్శించారు. మాటలతో వాళ్లు ఇంతకాలం మోసం చేశారని తెలిపారు. ప్రజా సంక్షేమం కోసం



పోటీ చేసిన తనను ఇక్కడి ప్రజలు ఆదరించి, అక్కున చేర్చుకున్నారని.. అలాగే రఘురాం రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. జాతీయస్థాయిలో మన గళం వినిపించేలా అన్న నిలబడతారని అభయమిచ్చారు.

**ఆదర్శంగా మన పథకాల అమలు: పొంగులేటి ప్రసాద్ రెడ్డి**

అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీల్లో భాగంగా కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం.. అన్నింటినీ అమలు చేసే చర్యలు చేపట్టిందని కాంగ్రెస్ జిల్లా నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి అన్నారు. మహిళలకు ఉచిత బస్సు, 200 యూనిట్ల లోపు ఉచిత కరెంటు, రూ.500 కే గ్యాస్ సిలిండర్, రైతుబంధు అమలవుతున్నాయని తెలిపారు. గత ప్రభుత్వానికి భిన్నంగా ప్రజా సంక్షేమ పాలన అందుతోందని వివరించారు.

**నిరంతరం ప్రజలతోనే ఉంటా: రఘురాం రెడ్డి**

తనను భారీ మెజారిటీతో గెలిపించాలని, ఎంపీగా నిరంతరం ప్రజలతోనే ఉండి సేవలు అందిస్తానని కాంగ్రెస్ లోక్ సభ అభ్యర్థి రామసహాయం రఘురాం రెడ్డి అన్నారు. మత తత్వ బీజేపీని, ప్రజలను మరచిన బీఆర్ఎస్ ను నమ్మొద్దని అన్నారు. ఈనెల 13న జరిగే ఎన్నికల్లో అంతా హస్తం గుర్తుపై ఓటేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, సీనియర్ నాయకులు మద్దినేని స్వర్ణకుమారి, మట్టా దయానంద్, పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సంక్షేమ వసతి గృహాల విద్యార్థుల కు ప్రభుత్వం రక్షణ కల్పించాలి, టీ ఎస్ ఎస్ ఏ ,డిమాండ్.

**-మహేష్, సత్యం ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు.**



తరంగాలు //మలక్ పేట //

సంక్షేమ వసతి గృహంలో విద్యార్థి ఆత్మహత్య ను తీవ్రం గా కండించిన తెలంగాణ సోషలిస్ట్ స్టూడెంట్ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు. ఈ మధ్యకాలంలో గురుకులాల్లో సంక్షేమ వసతి గృహాలలో మరణాలను పటిచుకోని ప్రభుత్వం ఇప్పటికైనా సంక్షేమనికి మంత్రి ని నియమించాలని టీ ఎస్ ఎస్ ఏ నాయకులు మహేష్, సత్యం అజయ్ ,ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు . మలక్ పేట పీఎస్ పరిధిలోని ఏబీ కాలనీలో ప్రభుత్వ సంక్షేమ హాస్టల్ లో డిగ్రీ విద్యార్థి పతిరి యాకయ్య(19) ఆత్మహత్య సీతాపల్ మండి లోని ప్రభుత్వ కళాశాలలో డిగ్రీ మొదటి సంవత్సరం చదువుతున్న మృతుడు వరంగల్ జిల్లా చింత నెక్కొండ స్వస్థలం.మృతుని కుటుంబనికి ప్రభుత్వం నాయ్యం చెయ్యాలి అని విద్యార్థులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు.

## మోడీ పతనం గ్యారంటీ

**-దేశంలోనే అత్యధిక మెజారిటీతో కడియం కావ్య గెలుపు ఖాయం..**
**-కాంగ్రెస్ లీగల్ సెల్ రాష్ట్ర నాయకులు కనకం రమేష్ ...**

తరంగాలు ప్రతినిధి/వర్ధన్నపేట

నరేంద్ర మోడీ దేశంలో హింసా పాలన కొనసాగిస్తున్నాడని,దేశ ప్రజలు మోడీ అరాచక పాలనను గమనిస్తున్నారని త్వరలో జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో మోడీ పతనం గ్యారంటీ అని కాంగ్రెస్ లీగల్ సెల్ రాష్ట్ర నాయకులు కనకం రమేష్ తెలిపారు.శుక్రవారం వర్ధన్నపేట పట్టణ కేంద్రంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అబ్బిడి రాజిరెడ్డి,మండల పార్టీ అధ్యక్షులు ఎద్దు సత్యనారాయణ,పట్టణ అధ్యక్షులు మైస సురేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో కాంగ్రెస్ లీగల్ సెల్ రాష్ట్ర నాయకులు కనకం రమేష్ ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వంలో నరేంద్ర మోడీ పది సంవత్సరాలు దేశాన్ని కార్పొరేట్ శక్తులకు దోచిపెట్టి సామాన్య ప్రజల నడ్డివిరిచారని ఆరోపణలు గుప్పించారు.కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి కడియం కావ్య దేశంలోనే అత్యధిక మెజారిటీతో గెలుపొందబోతుందని జోస్యం చెప్పారు.విద్యావంతురాలిగా,తండ్రికి తగ్గ తనయురాలు కడియం కావ్య ప్రజల్లో మంచి పేరు తెచ్చుకుందని అన్నారు.వైద్య వృత్తిలో కొనసాగుతూనే ప్రజా సేవకై కడియం ఫౌండేషన్ ద్వారా సేవలు అందించారని గుర్తు చేశారు. వర్ధన్నపేట అసెంబ్లీ నియోజకవర్గం ఆడబిడ్డగా వరంగల్ జిల్లా ప్రజలు కావ్యకు బ్రహ్మ రథం పడుతున్నారని అన్నారు.మచ్చ



లేని నాయకుడు కడియం,నిజాయితీతో విలువలతో కూడిన రాజకీయం చేసి ప్రజల మన్ననలు పొందారని పేర్కొన్నారు.ఆగస్టు 15లోపు రాష్ట్ర రైతాంగానికి రెండు లక్షల రుణమాఫీ చేయడం జరుగుతుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారని కాంగ్రెస్ ప్రభుత్వం మాట ఇస్తే తప్పదని కాంగ్రెస్ పాలనలోనే



రైతులకు ఎన్నో సంక్షేమ పథకాలు దక్కాయని తెలిపారు.బీజేపీ,బిఆర్ఎస్ నాయకులు కావాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై అవగాహన లేని విమర్శలు చేయడం సిగ్గుచేటని మండిపడ్డారు. తాటాకు చెప్పుళ్లకు భయపడే వ్యక్తి రేవంత్ రెడ్డి కాదు అని హెచ్చరించారు.ఈ సమావేశంలో కాంగ్రెస్ లీగల్ సెల్ రాష్ట్ర నాయకులు మునిగల రవిందర్, గోవింద్ నాగభూషణం,కొంకపాక కృష్ణ,సినపల్లి మధుకర్,కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పోశాల వెంకన్న గౌడ్, సిలువేరు శ్రీధర్,ఐత సుధాకర్,పులి శ్రీనివాస్,కొండేటి బాలకృష్ణ,ఎర్ర ప్రేమ్ రాజ్,ఎర్ర శ్రీకాంత్,అంగోతు లచ్చిరాం నాయక్,చీటూరి రాజు, కొండేటి సుధాకర్,కొండేటి మహేందర్,కొండేటి సాంబయ్య,పారనంది రాజు,మైబెల్లి,తదితరులు పాల్గొన్నారు.

## యువతను గంజాయి మత్తుకు బానిసలు చేశారు

**-ముఠా కూలీలకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేస్తాం**
**-వైకాపా ప్రభుత్వం తీరుపై మండిపడ్డ జనసేనాని**



తరంగాలు -ఏలూరు,

వైకాపా ప్రభుత్వం యువతను గంజాయి మత్తుకు బానిస చేసిందని జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్ విమర్శించారు. రాష్ట్ర భవిష్యత్‌కు ఈ ఎన్నికలు ఎంతో కీలకమని, ఆలోచించి ఓటు వేయాలని పిలుపునిచ్చారు. ఏలూరు జిల్లా కైకలూరులో నిర్వహించిన వారాహి విజయభేరి సభలో పవన్ ప్రసంగించారు. భవన నిర్మాణ కార్మికుల కోసం గళమెత్తిన పార్టీ జనసేన అని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ముఠా కూలీలకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ప్రజలు భయపడకుండా బతకాలన్నదే తన కోరికన్న పవన్.. సమస్యల పరిష్కార బాధ్యత కూటమి ప్రభుత్వం తీసుకుంటుందని భరోసా ఇచ్చారు. 'వైకాపా పాలనలో 112 మంది జర్నలిస్టులపై దాడులు జరిగాయి. 430 కేసులు నమోదు చేశారు. మీడియాను కట్టడి చేసేందుకు జీవో నెంబర్ 1 తీసుకొచ్చారు. అసెంబ్లీలో చర్చ జరగకుండానే, భూములు దోచేసే చట్టం తీసుకొచ్చారు. మన ఆస్తి.. మనదని రుజువు చేసుకోవాలా?90 రోజుల్లో రుజువు చేసుకోకపోతే దోచుకుంటారా? వంద గజాల భూమి ఉన్న వ్యక్తి కూడా న్యాయం కోసం హైకోర్టు తలుపు తట్టాలా?' అని పవన్ ప్రశ్నించారు. అధికారంలోకి రాగానే కైకలూరు నియోజకవర్గంలో ఈఎస్ఐ ఆస్పత్రి నిర్మిస్తానని హామీ ఇచ్చారు.

# రాహుల్ నామినేషన్‌కు హాజరైన రేవంత్



**తరంగాలు-లక్నో,**
సిఎం రేవంత్‌రెడ్డి రాయ్‌బరేలీకి వెళ్లారు. శుక్రవారం రాహుల్ గాంధీ ఉత్తర్‌ప్రదేశ్‌లోని రాయ్‌బరేలీ లోక్‌సభ నియోజకవర్గ స్థానానికి నామినేషన్ దాఖలు చేశారు. అందులో భాగంగా సిఎం రేవంత్‌రెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. బేగంపేట విమానాశ్రయం నుంచి ప్రత్యేక విమానంలో ఏఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేతో కలిసి ముఖ్యమంత్రి రాయ్‌బరేలీకి వెళ్లారు. సోనియాగాంధీ ఇటీవల రాజ్యసభ ఎంపిగా ఎంపికవ్వగా ఆమె పోటీ చేసే స్థానం రాయ్ బరేలీ నుంచి రాహుల్ గాంధీ బరిలో నిలుస్తున్నారు. అమేథీ నుంచి కిషోర్‌లాల్ శర్మను కాంగ్రెస్ బరిలో నిలిపింది.

# కెసిఆర్ కాంగ్రెస్‌లో చేరడం ఖాయం

-కాంగ్రెస్ పార్టీనే రిజర్వేషన్లకు వ్యతిరేకం
-సిఎం రేవంత్ దిగజారి మాట్లాడుతున్నారు
-బిజెపి ఎంపి లక్ష్మణ్ విమర్శలు



**తరంగాలు-హైదరాబాద్,**
మాజీ ముఖ్యమంత్రి, బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్‌పై బీజేపీ ఎంపీ లక్ష్మణ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరడం ఖాయమంటూ బాంబ్ పేల్చారు. హైదరాబాద్‌ను యూటీ చేయాలని కేటీఆర్ కలలు కంటున్నారంటూ విమర్శలు గుప్పించారు. శుక్రవారం ఎంపీ మీడియాతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీనే రిజర్వేషన్లకు వ్యతిరేకమని అన్నారు. వెనుకబడిన వర్గాల వారికి రిజర్వేషన్లు ఇవ్వాలని అంబేద్కర్ చెప్తే.. ముస్లిం రిజర్వేషన్లను తెరపైకి తెచ్చారన్నారు. రిజర్వేషన్ల గురించి మాట్లాడితే కాంగ్రెస్ అంబేద్కర్‌ను అవమానించిందని విమర్శించారు. కులాల పేరు మీద రిజర్వేషన్లు వద్దనేది రాజీవ్ గాంధీ వాదనన్నారు. రేవంత్ రెడ్డి ది కాంగ్రెస్ బ్లడ్ కాదని.. రేవంత్ కాంగ్రెస్ నేతలను అడిగి తెలుసుకోవాలని సూచించారు. ముస్లింలకు రిజర్వేషన్‌లను హైకోర్టు కొట్టివేస్తే.. సుప్రీంకోర్టుకు వెళ్లి స్టే తెచ్చుకున్నారన్నారు. కేసీఆర్ గతంలో ముస్లింలకు 12శాతం రిజర్వేషన్‌లు కల్పిస్తామని చెప్పారని గుర్తుచేశారు. కేసీఆర్‌కు ఎలాంటి గతి పట్టిందో అదే గతి రేవంత్ రెడ్డికి పడుతుందని వ్యాఖ్యలు చేశారు. మోదీ మూడోసారి ప్రధాని అవుతారని రేవంత్ రెడ్డి ఓర్వలేకపోతున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ గాడిద గుడ్డు కాదు... పాము గుడ్డు గుర్తు కాంగ్రెస్‌కు ఇచ్చి ఎన్నికల్లో పోటీ చేయించాలంటూ సెటైర్ విసిరారు. ప్రధాని మోదీ గురించి మాట్లాడేందుకు కేటీఆర్‌కు సిగ్గు ఉండాలన్నారు. ఎన్నికల్లో గెలవమన్న భయంతోనే సోనియా గాంధీ, ప్రియాంకా గాంధీ పోటీ చేయడం లేదని ఎంపీ లక్ష్మణ్ వ్యాఖ్యలు చేశారు. లోక్‌సభ ఎన్నికల్లో గెలుపు కోసం కాంగ్రెస్ అబద్దాలతో అడ్డదారులు తొక్కుతోందని లక్ష్మణ్ విమర్శించారు. లాగైనా గెలవాలని.. హస్తం నేతలు వర్గాల మధ్య ఘర్షణలు సృష్టిస్తున్నారని ఆరోపించారు. సీఎం హోదాలోనూ రేవంత్‌రెడ్డి దిగజారుడు రాజకీయం చేస్తున్నారని విమర్శించారు. రిజర్వేషన్లపై కావాలనే ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నారన్నారు. అంబేద్కర్‌ను కాంగ్రెస్ పార్టీ అనేకసార్లు అవమానించిందన్నారు. భాజపా అధికారంలోకి వచ్చాక అంబేద్కర్‌కు గౌరవం పెంచిందన్నారు. దళితులు, ఆదివాసీలకు అధికారం అందించిన ఘనత తమ పార్టీకే దక్కిందని చెప్పారు. రేవంత్‌రెడ్డికి చిత్తశుద్ధి ఉంటే ఫోన్ ట్యాపింగ్ కేసును నిగ్గు తేల్చాలని డిమాండ్ చేశారు. హైదరాబాద్ యూటీ కావాలని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ కోరుకుంటున్నారని లక్ష్మణ్ విమర్శించారు.

# జిల్లాల రద్దు పై ముఖ్యమంత్రి స్పందించాలి

-జిల్లాలు రద్దు చేస్తే ప్రజాగ్రహం చవిచూడాల్సి వస్తుంది
-పోడు,కౌలు రైతుల రైతుబంధు ఏమైంది
-46 జీవోను ఎందుకు రద్దు చేయలేదు
-మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి



**తరంగాలు-వనపర్తి**
తెలంగాణ రాష్ట్రంలో జిల్లాల రద్దు పై ముఖ్యమంత్రి, మంత్రులు స్పందించాలని, జిల్లాలను రద్దు చేస్తే ప్రజాగ్రహం చవిచూడాల్సి వస్తుందని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి హెచ్చరించారు. మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి శుక్రవారం జిల్లా కేంద్రంలోని తన నివాసంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చిన తర్వాత భారత దేశంలో ప్రభుత్వం ఏర్పడిన వంద రోజులలోనే ప్రజల నుండి ఇంత వ్యతిరేకత వచ్చిన రాష్ట్రం మన తెలంగాణ రాష్ట్రం. బిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడిన తొమ్మిది సంవత్సరాల తర్వాత ప్రజల నుండి వ్యతిరేకత వస్తే కేవలం 100 రోజుల్లోనే కాంగ్రెస్ సర్కార్ పై వ్యతిరేకత ఏర్పడిందని అన్నారు.కాంగ్రెస్ పార్టీ అమలుకు, ఆచరణకు సాధ్యం కాని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిందని చిత్తశుద్ధి ఉంటే హామీలు అమలు చేసి ఓట్లు అడగాలని డిమాండ్ చేశారు. జిల్లాల ఏర్పాటు పరిపాలన సౌలభ్యం కోసం, ప్రాంత అభివృద్ధి కోసం, పునర్విభజన అధ్యయనం చేసి ఏర్పాటు చేయడం జరిగిందని ఈ ప్రక్రియ వల్ల ప్రజల జీవన ప్రమాణాలు,ఉపాధి అవకాశాలు పెరిగాయని అన్నారు. జిల్లాల రద్దుపై మంత్రులు, ముఖ్యమంత్రి స్పందించాలని లేకుంటే ప్రజాగ్రహం చవిచూడాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు. పోడు , కౌలు రైతులకు కె.సి.ఆర్ సర్కారు 4 లక్షల 50 వేల ఎకరాలకు పట్టాలు ఇచ్చి హక్కులు కలిపించిందని వారికి రైతు బంధు ఈ ప్రభుత్వం ఎందుకు ఇవ్వడం లేదో చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఏర్పడిన తర్వాత 46 జీవోను రద్దు చేస్తానని చెప్పిన రేవంత్ రెడ్డి ఇంతవరకు ఎందుకు రద్దు చేయడం లేదో ప్రజలకు చెప్పాలని అన్నారు. ప్రజలు మాట తప్పిన కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే ప్రజలను నట్టేట ముంచుతారని,ఈ ఎన్నికలలో ఆలోచించి కె.సి.ఆర్ ఆశీర్వదించిన ప్రవీణ్ కుమార్ కు ఓటు వేసి గెలిపించాలని నిరంజన్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు గట్టు యాదవ్, జెడ్పిటిసి రఘుపతి రెడ్డి, లక్ష్మారెడ్డి మన్యపు రెడ్డి, నందిమల్ల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# స్వల్పంగా తగ్గిన బంగారం ధరలు

**తరంగాలు-ముంబై,**



కొద్ది రోజులుగా పెరుగుతున్న బంగారం ధరలు దిగి వస్తున్నాయి. అమెరికాలో ద్రవ్యోల్బణం ఆందోళనకరంగానే కొనసాగుతుండటంతో యూఎస్ ఫెడ్ రిజర్వు వడ్డీరేట్ల తగ్గింపు జాప్యం అయ్యే సంకేతాలు కనిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో శుక్రవారం దేశ రాజధానిలో తులం బంగారం (24 క్యారట్లు) ధర రూ.350 తగ్గి రూ.72 వేల వద్ద ముగిసిందని హెచ్డీఎఫ్సీ సెక్యూరిటీస్ తెలిపింది. గురువారం తులం బంగారం (24 క్యారట్స్) ధర రూ.72,350 పలికింది. మరోవైపు కిలో వెండి ధర రూ.83,500 వద్ద స్థిరంగా కొనసాగుతున్నది. అమెరికా ద్రవ్యోల్బణం ఆందోళనకర స్థాయిలో కొనసాగడంతోపాటు మధ్యప్రాచ్యంలో హమాస్, ఇజ్రాయెల్ మధ్య కాల్పుల విరమణ అవకాశాలు తగ్గాయి. దీంతో ఇన్వెస్టర్లు తమకు ఆల్టర్నేటివ్ పెట్టుబడి మార్గంగా బంగారాన్ని పరిగణిస్తున్నారని సౌమిల్ గాంధీ వెల్లడించారు. మరోవైపు అంతర్జాతీయ మార్కెట్లో ఔన్స్ బంగారం ధర స్వల్పంగా పెరిగి 26.50 డాలర్ల వద్ద ముగిసింది. మరోవైపు, మల్టీ కమొడిటీ ఎక్స్ఛేంజ్ (ఎంసీఎక్స్)లో జూన్ డెలివరీ బంగారం కాంట్రాక్ట్స్ తులం ధర రూ.100 తగ్గి రూ.70,636 వద్ద ముగిసింది. అంతర్జాతీయంగా న్యూయార్కులో ఔన్స్ బంగారం ధర 0.05 శాతం తగ్గి 2308.40 డాలర్ల వద్ద స్థిర పడింది. 'ఢిల్లీ మార్కెట్లో 24 క్యారట్ల బంగారం తులం ధర గురువారంతో పోలిస్తే శుక్రవారం రూ.350 తగ్గి రూ.72,000 వద్ద కొనసాగుతున్నది' అని హెచ్డీఎఫ్సీ కమోడిటీస్ సీనియర్ అనలిస్ట్ సౌమిల్ గాంధీ తెలిపారు. అంతర్జాతీయ మార్కెట్లో కామెక్స్ లో స్పాట్ గోల్డ్ ఔన్స్ ధర.. క్రితం సెషన్ తో పోలిస్తే ఏడు డాలర్లు తగ్గి 2,297 డాలర్ల వద్ద ముగిసింది.

# ఓటుకు నోటు కేసు విచారణ వాయిదా

**-జూలై చివరి వారానికి వాయిదా వేసిన సుప్రీం**

**వరంగల్-న్యూఢిల్లీ,**



సుప్రీంకోర్టులో ఓటుకు నోటు కేసు విచారణ వాయిదా పడింది. తదుపరి విచారణను జూలై చివరి వారంలో నిర్వహిస్తామని సుప్రీంకోర్టు ధర్మాసనం తెలిపింది. ఓటుకి నోటు కేసు విచారణను మధ్యప్రదేశ్‌కు బదిలీ చేయాలన్న పిటిషన్‌పై కౌంటర్‌ను సీఎం రేవంత్ రెడ్డి, తెలంగాణ ప్రభుత్వం ఫైల్ చేయలేదు. గత విచారణ సందర్భంగా రేవంత్ రెడ్డి, తెలంగాణ ప్రభుత్వం, ప్రతివాదులకు కౌంటర్ దాఖలు చేయాలని అత్యున్నత న్యాయస్థానం నోటీసులు ఇచ్చిన విషయం తెలిసిందే. అయితే రేవంత్ రెడ్డి, తెలంగాణ ప్రభుత్వం కౌంటర్ ఫైల్ చేయకపోవడంతో కేసు విచారణ వాయిదా పడింది. ఓటుకి నోటు కేసు విచారణ మధ్యప్రదేశ్‌కు బదిలీ చేయాలని బీఆర్ఎస్ మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి పిటిషన్ వేశారు. న్యాయమూర్తులు జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ సతీష్ చంద్ర శర్మ, జస్టిస్ సందీప్ మెహతాలతో కూడిన త్రిసభ్య ధర్మాసనం ఈ కేసును విచారించింది. ఈ కేసు విచారణ తెలంగాణలో కాకుండా మధ్యప్రదేశ్‌లో జరిగేలా బదిలీ చేయాలని ఈ ఏడాది జనవరి 31న బీఆర్ఎస్ నేతలు గుంతకండ్ల జగదీశ్ రెడ్డి, సత్యవతి రాథోడ్, మహ్మద్ అలీ, కల్వకుంట్ల సంజయ్‌లు ట్రాన్స్‌ఫర్ పిటిషన్ దాఖలు చేశారు. గత విచారణ సందర్భంగా ప్రతివాదులుగా ఉన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, తెలంగాణ ప్రభుత్వానికి సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసింది. నాలుగు వారాల్లో కౌంటర్ దాఖలు చేయాలని ఆ సమయంలో ఆదేశించింది. కాగా, విచారణ సందర్భంగా దేశంలో ఇన్ని రాష్ట్రాలు ఉండగా మధ్యప్రదేశ్ కు మాత్రమే ఎందుకు మార్చాలని పిటిషనర్ల తరుపు న్యాయవాదిని ధర్మాసనం ప్రశ్నించింది.

# నగరంలో పోలీస్ ఫ్లాగ్ మార్చ్



**వరంగల్ జిల్లా బ్యూరో తరంగాలు**
ఎన్నికలు ప్రశాంతంగా నిర్వ హించడంలో భాగంగా స్థానిక పోలీసులతోపాటు సెంట్రల్ జోన్ పోలీసుల ఆధ్వర్యంలో మట్టేవాడ, ఇంతేజార్ గంజ్ పోలీస్ స్టేషన్ల పరిధిలో పోలీస్ కవాతు నిర్వహించారు . వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా పాల్గొన్న ఈ కవాతు పోచమ్మమైదన్ నుంచి ప్రారంభమైన కవాతు మండిబజార్, చౌరస్తా, వరంగల్ రైల్వే స్టేషన్ వరకు కొనసాగింది. ఈ నంద ర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ.. పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు నిర్భయంగా తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని, అర్బన్ ప్రజల ఓట్ల శాతం పెంచడంతో పాటు ఎన్నికల వేళ శాంతి భద్రతలపై ప్రజలకు నమ్మకం కలిగించేందుకు ఈ పోలీస్ కవాతు నిర్వహించడం జరిగిందని. ఈ కవాతు లో మూడు కంపెనీల సి. ఆర్. పి. ఎస్, సివిల్, డిస్ట్రిక్ గార్డ్స్ పోలీసులు పాల్గొన్నారని.కార్య క్రమంలో డీసీపీ అబ్దుల్ భారీ, ట్రైనీ ఐపిఎస్ శుభం నాగ్, సీఆర్. పీఎఫ్ డిప్యూటీ కమాండెంట్ భగత్, ఏసీపీ లు ,నందిరామ్ నాయక్, దేవేందర్ రెడ్డి, తిరుమల్తో పాటు సెంట్రల్ జోన్ ఇన్స్ ఇన్స్ స్పెక్టర్లు ఎస్. ఐలు ఇతర పోలీస్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# బాల్య వివాహాని కి పూర్తి బాధ్యత గ్రామ పంచాయతీ, సర్పంచ్ దే రాజస్థాన్ హైకోరు

**తరంగాలు-వనపర్తి**

వనపర్తి జిల్లా కేంద్రంలోని రూరల్ డెవలప్మెంట్ సొసైటీ కార్యాలయం యందు రూరల్ డెవలప్మెంట్ సొసైటీ అధ్యక్షురాలు చిన్నమ్మ థామస్ మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నమ్మ థామస్ మాట్లాడుతూ మే13 న అక్షయ తృతీయ పర్వదినం సందర్భంగా రాజస్థాన్ రాష్ట్రంలో జరగబోయే బాల్యవివాహాలను తక్షణమే నిషేధించేలా ప్రభుత్వాన్ని ఆదేశించాలని జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్స్ అలైన్స్ సంస్థ స్థాపకుడు భువన్ రిబ్బు రాజస్థాన్ హైకోర్టు యందు ప్రజా ప్రయోజన వ్యాజ్యం దాఖలు చేశారు. జాతీయ ఆరోగ్య కుటుంబ సర్వే 2019-2021 ప్రకారం 20 నుండి 24 సంవత్సరాల వయస్సు మధ్య గల మహిళలను సర్వే చేయగా రాజస్థాన్ రాష్ట్రంలో దాదాపు 25% మహిళలందరికీ 18 సంవత్సరాలు నిండకముందే వివాహం జరిగినట్టు /బాల్య వివాహం జరిగినట్టుగా జాతీయ ఆరోగ్య కుటుంబ సర్వేలో గుర్తించారు. ఈ ప్రజ ప్రయోజన వ్యాజ్యం లో ఈ అంశాన్ని ప్రస్తావించారు. అక్షయ తృతీయ పర్వదినం సందర్భంగా వివాహాలు చేయడం రాజస్థాన్ రాష్ట్రంలో ఒక పురాతన సాంప్రదాయం,ఇదే సందర్భంలో అధికంగా బాల్యవివాహాలు కూడ జరుగుతున్నట్లు జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్స్ అలైన్స్ సంస్థ గుర్తించింది. జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే మరియు జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్స్ అలైన్స్ సంస్థ తెలిపిన వివరాల ప్రకారం రాజస్థాన్ రాష్ట్రంలో బాల్యవివాహాలు చాలా అధిక మొత్తంలో జరుగుతున్నట్టుగా రాజస్థాన్ హైకోర్టు




దృష్టికి వచ్చింది. బాల్యవివాహాలను నివారించవలసిన బాధ్యత గ్రామపంచాయతీకి అప్పగిస్తూ బాల్యవివాహాలు జరగకుండా మరియు గ్రామ పంచాయితీ మరియు సర్పంచులె పూర్తి బాధ్యత వహించాలి అని రాజస్థాన్ హైకోర్టు తన తీర్పులో పేర్కొంటూ రాజస్థాన్ ప్రభుత్వాన్ని ఆదేశించింది. తక్షణమే తన ఉత్తర్వులు అమలుపరచాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది అని రూరల్ డెవలప్మెంట్ సొసైటీ అధ్యక్షురాలు చిన్నమ్మ థామస్ తెలిపారు. మన రాష్ట్రంలో కూడా ఇటువంటి చర్యలకు ప్రభుత్వం చొరవ చూపాలని రూరల్ డెవలప్మెంట్ సొసైటీ అధ్యక్షురాలు చిన్నమ్మ థామస్ ప్రభుత్వాన్ని కోరడం జరిగింది. దేశవ్యాప్తంగా 120 ఎన్జీవోలు బాలల హక్కుల కోసం మరియు బాల్యవివాహాల నిర్మూలన కోసం కృషి చేస్తున్నాయి. తెలంగాణ రాష్ట్రంలోని వనపర్తి జిల్లా యందు రూరల్ డెవలప్మెంట్ సొసైటీ మరియు కైలాస్ సత్యార్థి చిల్డ్రన్స్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో బాల్యవివాహాల నిర్మూలనకు పూర్తిస్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజలను చైతన్య పరుస్తు, ఎక్కడైనా బాల్యవివాహాలు జరుగుతుంటే తక్షణమే అక్కడికి చేరుకొని బాల్య వివాహాలను ఆపివేయడం జరుగుతుందని రూరల్ డెవలప్మెంట్ అధ్యక్షురాలు చిన్నమ్మ థామస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు కోఆర్డినేటర్ అల్విన్, కమ్యూనిటీ సోషల్ మొబిలైజర్ కొమ్ము చంద్రశేఖర్, రజినీకాంత్ పాల్గొన్నారు.

## మిత్ షా వీడియో మార్ఫింగ్ కేసు

### -ఐదుగురికి డిషన్ బెయిల్ మంజూరు



**తరంగాలు-హైదరాబాద్,**

కంద్ర హోంమంత్రి అమిత్ షా వీడియో మార్ఫింగ్ కేసులో ఐదుగురు నిందితులకు బెయిల్ మంజూరు అయ్యింది. ఈకేసులో టీపీసీసీ సోషల్ మీడియా టీమ్ మెంబర్స్ పెండ్యాల వంశీకృష్ణ, మన్నె సతీష్, నవీన్, ఆస్మా తస్లీమ్, గీతలను హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితులను ఈరోజు నాంపల్లి కోర్టులో హాజరుపర్చరగా.. వారికి కోర్టు కండిషనల్ బెయిల్ మంజూరు చేసింది. పది వేల పూచీకత్తుతో బెయిల్ మంజూరు అయ్యింది. తదుపరి ఆదేశాలు వచ్చేవరకు నిందితులు ప్రతీ సోమ, శుక్ర వారాలు కేసు ఇన్వెస్టిగేటివ్ ఆఫీసర్స్ ముందు హాజరు కావాలని నాంపల్లి కోర్టు ఆదేశించింది. మరోవైపు ఈ కేసుకు సంబంధించి ఢిల్లీ పోలీసులు హైదరాబాద్‌లోనే మకాం వేశారు. హస్తిన పోలీసులు నిన్నటి నుంచి హైదరాబాద్‌లోనే ఉండిపోయారు. హైదరాబాద్ పోలీసుల అదుపులో ఉన్న ఐదుగురిని అరెస్ట్ చేయాలని ఢిల్లీ పోలీసులు చూస్తున్నట్లు సమాచారం. ఈ కేసులో అరెస్ట్ అయిన ఐదుగురిని హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు రాత్రంతా విచారించారు. ఫేక్ వీడియో కి సంబంధించిన కంప్యూటర్లు, హార్డిస్కులు, పెన్ డ్రైవ్‌ను హైదరాబాద్ పోలీసులు సీజ్ చేశారు.

## కొంపల్లి నుంచి భారీగా తరలివచ్చి కేటీఆర్ రోడ్ షో ను విజయవంతం చేయాలి

### - : ఎమ్మెల్యే కేపీ. వివేకానంద



**తరంగాలు-కొంపలి**

ఈరోజు సాయంత్రం కొంపల్లి మున్సిపాలిటీలో చైర్మన్ సన్న శ్రీశైలం యాదవ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ముఖ్య నాయకుల, కార్యకర్తల సమావేశానికి ఎమ్మెల్యే కేపీ. వివేకానంద ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ.వివేకానంద మాట్లాడుతూ మల్కాజ్గిరి ఎంపీ అభ్యర్థి రాగిరి లక్ష్మారెడ్డి కి మద్దతుగా బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేపట్టనున్న రోడ్ షో ను విజయవంతం చేసేందుకు కొంపల్లి నుంచి భారీ సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తరలివచ్చే విధంగా నాయకులు ఏర్పాట్లను పూర్తిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, కౌన్సిలర్లు, డివిజన్ అధ్యక్షులు, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఆరు గ్యారంటీల అమలులో కాంగ్రెస్ వైఫల్యం

-తెలంగాణలో కాంగ్రెస్ పార్టీకి ఆదరణ లేక బీజేపీపై దుష్ప్రచారం
-మోడీ గ్యారంటీ వికసిత్ భారత్
-బీజేపీ వనపర్తి పట్టణ అధ్యక్షుడు బచ్చు రాము

**తరంగాలు-వనపర్తి**

6 గ్యారంటీలను తెలంగాణలో అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం అయ్యిందని ప్రజల ఓట్లు పొందేందుకు వేరే మార్గం లేక బిజెపిపై దుష్ప్రచారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్నారని బిజెపి వనపర్తి పట్టణ అధ్యక్షుడు బచ్చు రాము అన్నారు. పార్లమెంట్ ఎన్నికలలో భారతీయ జనతా పార్టీ నాగర్ కర్నూల్ పార్లమెంటు అభ్యర్థి భరత్ ప్రసాద్ ను గెలిపించాలని కోరుతూ వనపర్తి పట్టణంలోని రాయిగడ్డ కాలనీ లో కొలువై ఉన్న అమ్మవారిని దర్శించుకుని అనంతరం రాయి గడ్డ, నడిమిగేరి, రాంనగర్, కమాన్ చౌరస్తా, పాత బజార్, మారెమ్మకుంట, ప్యాటగడ్డ తదితర ప్రాంతాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బచ్చు రాము మాట్లాడుతూ ఆరు గ్యారంటీల పేరుతో తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ లబ్ది పొంది, ఆరు గ్యారంటీలు అమలు చేయడం లో వైఫల్యం చెందిందని విమర్శించారు. తెలంగాణలో దేశంలో కాంగ్రెస్ పార్టీని ప్రజలు నమ్మే పరిస్థితి లేక రేవంత్ రెడ్డి మోడీని విమర్శించడం సరైన పద్ధతి కాదని మండిపడ్డారు.ఎట్టి పరిస్థితిలో ఎస్సీ, ఎస్టీ, ఓబీసీల రిజర్వేషన్లను బీజేపీ రద్దు చేయదని అన్నారు.



70 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో దేశాన్ని ఆర్థిక రంగంలో బలహీనపరిచారని దేశ సంపదను దోచుకున్నదని అన్నారు. కానీ దేశంలో నరేంద్ర మోడీ ప్రధాన మంత్రి అయిన తర్వాత గత పదేళ్లలో నిరుపేద ప్రజల కోసం ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేసారని అన్నారు. చిన్న సన్నకారు రైతుల కోసం నరేంద్ర మోడీ సంవత్సరానికి మూడు విడతల్లో 6000 రూపాయల అకౌంట్లలో వేస్తున్నారని సబ్సిడీల ద్వారా ఎకరానికి దాదాపు 18 వేల రూపాయలు అందిస్తున్నారని అన్నారు. కరోనా కష్ట కాలంలో దేశంలో ప్రతీ ఒక్కరికి కరోనా డోసులు ఉచితంగా ఇచ్చారని, ప్రతీ వ్యక్తికి 5కిలోల రేషన్ ఉచితంగా అందించారని మరో ఐదేళ్లు పొడగించారని అన్నారు. నరేంద్ర మోడీ పేద కుటుంబం నుండి వచ్చారు కాబట్టే అట్టడుగు వర్గాల అభివృద్ధి కోసం కృషి చేస్తున్నారని అన్నారు.

కావున రాబోయే ఎన్నికలు గల్లీ ఎన్నికలు కావని, జరగబోయేవి ఢిల్లీ ఎన్నికలని బీజేపీకి సంపూర్ణ మద్దత్తు ఇచ్చి మోడీని మరోసారి ప్రధాన మంత్రిగా గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు డి.నారాయణ, రాష్ట్ర ఓబిసి అధికార ప్రతినిధి శ్రీశైలం, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వెంకటరెడ్డి, మాజీ కౌన్సిలర్ ఏ. సీతారాములు, చిత్తారి ప్రభాకర్, మాజీ కౌన్సిలర్ జ్యోతి, బాసట్టి శీను, వనపర్తి పట్టణ బిజెపి ప్రధాన కార్యదర్శులు సుగురురాము సాగర్, జిల్లా అధికార ప్రతినిధి బాబురావు, సుబ్రహ్మణ్యం, నరసింహ, ఒకటో వార్డు ఇంచార్జ్ రఘు, మాజీ కౌన్సిలర్ అలివేలమ్మ, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కడియం కావ్య ను భారీ మెజారిటీతో గెలిపించాలి

### -డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ...

**తరంగాలు ప్రతినిధి/హనుమకొండ**

వర్ధన్నపేట నియోజకవర్గం చింతగట్టు కెఎల్ఆర్ ఫంక్షన్ హాల్ లో వర్ధన్నపేట శాసనసభ్యులు కేఆర్ నాగరాజు ఆధ్వర్యం లో హాసన్పర్తి మండల కేంద్రంలో వరంగల్ పార్లమెంట్ సన్నాహక సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది .ఈ సమావేశంలో పాల్గొన్న జిల్లా ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్ డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ మాట్లాడుతూ వర్ధన్నపేట నియోజకవర్గంలో శాసనసభ్యులు కేఆర్ నాగరాజు ఆదేశాల మేరకు ప్రతి కార్యకర్త ఒక సైనికుల్లగా పనిచేసి వరంగల్ ఎంపీ అభ్యర్థి కడియం కావ్య ని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.రాహుల్ గాంధీని ప్రధానమంత్రిని చేసే బాధ్యత ప్రతి ఒక్కరు తీసుకోవాలని రేవంత్ రెడ్డి నేతృత్వంలో 15 సీట్లు గెలుపొందే విధంగా తెలంగాణలో ప్రతి ఒక్క కార్యకర్త ఈ పది రోజులు అహర్నిశలు శ్రమించాలని కోరారు. బిజెపి,టిఆర్ఎస్ పార్టీలు చేసింది ఏమీ లేదని వాళ్ళు మళ్ళీ అధికారంలోకి వస్తే దోచుకు తినడమేనని ఎస్సీ, ఎస్టీ ,బీసీ, మైనార్టీవర్గాలకు వారు చేసింది ఏమీ లేదని బిజెపి పార్టీ రాజ్యాంగాన్ని మారుస్తా




అంటూ ప్రచారం చేస్తున్నారు రాజ్యాంగాన్ని టచ్ చేసి చూడండి మిమ్మల్ని తీసి తరిమి తరిమి కొట్టే విధంగా కాంగ్రెస్ పార్టీ ఊర్లోకి వస్తే తరిమి తరిమి కొట్టాలని తెలియజేశారు. భారత రాజ్యాంగం జోలికి వస్తే వాడెవడు వీడెవడు భారత రాజ్యాంగానికి అంటూ కార్యకర్తలకు తెలియజేశారు టిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చి పది సంవత్సరాలు ఉన్న తెలంగాణకు చేసింది ఏమీ లేదని వాళ్ళ ఇంటికి నిధులు తీసుకెళ్లారని ప్రజలకు నిధులు ఇవ్వలేదని ప్రజా ధనాన్ని డ్యూటీ చేశారని వారి స్థిరాస్తులు పెంచుకో డానికి తప్ప టిఆర్ఎస్ చేసింది ఏమీ లేదని కేసీఆర్ గారు మళ్లీ ఏ మొహం పెట్టుకొని ఓట్ల అడగడానికి వస్తున్నారని టిఆర్ఎస్ బిజెపిని ఊర్లలోకి వస్తే తరిమి తరిమి కొట్టాలని కోరారు కాంగ్రెస్ పార్టీ కేంద్రంలో అధికారంలోకి వస్తే బడుగు బలహీన వర్గాలకు న్యాయం జరుగుతుందని దేశం మొత్తం నుంచే విధంగా ప్రతి పేదవాడికి రాహుల్ గాంధీ గారు న్యాయం చేస్తారని ప్రతి ఇంటింటి గడపగడపకు తెలియజేయాలని రామకృష్ణ కార్యకర్తలకు కోరారు. ఈ కార్యక్రమంలో స్టేషన్ఘన్పూర్ శాసనసభ్యులు కడియం శ్రీహరి, వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి కడియం కావ్య ,వరంగల్ జిల్లా అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ ,డీసీసీబీ చైర్మన్ మార్నేని రవీందర్ రావు, టీపీసీసీ ఉపాధ్యక్షులు దొమ్మటి సాంబయ్య , మండలధ్యక్షులు మహేందర్ రెడ్డి, బ్లాక్ ప్రెసిడెంట్ తిరుపతి, భీమదేవరపల్లి ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు తాళ్లపల్లి కిరణ్, హనుమకొండ జిల్లా ఎస్సీ సెల్ సెక్రెటరీ ఈర మహేందర్ , పేదల పెన్నిధి ప్రేమ్ , నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

MOVIES TIME

శనివారం 04, మే, 2024

తరంగాలు
Tharangalu Daily News Paper




# యశ్ హీరోగా 'టాక్సిక్'

యశ్ హీరోగా 'టాక్సిక్' చిత్రాన్ని ప్రకటించి చాలా రోజులవుతోంది. దీనికి సంబంధించి అప్‌డేట్స్ రాకపోయినా.. తరచూ ట్రెండింగ్‌లోనే ఉంటోంది. ఇటీవల ఇందులోని హీరోయిన్ల గురించి పలు వార్తలు సోషల్ మీడియాలో వైరల్ కాగా.. తాజాగా దీని షూటింగ్‌కు సంబంధించిన ఓ అప్‌డేట్ నెట్టింట షేర్ అవుతోంది. ఇటీవలే దీని షూటింగ్ ప్రారంభించారని.. ప్రస్తుతం కర్ణాటకలో శరవేగంగా జరుగుతోన్నట్లు సమాచారం. ఈ సినిమాను కూడా 'కేజీఎఫ్' లాగా రెండు భాగాలుగా విడుదల చేయాలని భావిస్తున్నారట. త్వరలోనే దీనికి సంబంధించిన అధికారిక ప్రకటన రానుందంటున్నారు. ఈ సినిమాలో హీరోయిన్ పాత్ర కూడా ప్రధానమైనది కావడంతో అగ్ర నటీమణులను తీసుకోవాలని చిత్రబృందం బావిస్తోంది. ఇప్పటికే ఇందులో నటించనున్నట్లు ముగ్గురు హీరోయిన్ల పేర్లు తెరపైకి వచ్చాయి. బాలీవుడ్ నటి కరీనాకపూర్, కియారా అద్వాణీ, శ్రుతి హాసన్‌లను పరిశీలిస్తున్నారని జోరుగా ప్రచారం జరుగుతోంది. 'కేజీఎఫ్' లాంటి సూపర్ హిట్ చిత్రాల తర్వాత యశ్ నటిస్తోన్న చిత్రమే 'టాక్సిక్'. ఏ ఫెయిరీ టేల్ ఫర్ గ్రోన్ అప్స్.. అన్నది ఉపశీర్షిక. మలయాళీ నటి, దర్శకురాలు గీతూమోహన్ దాస్ దీనిని తెరకెక్కిస్తున్నారు. పాన్ ఇండియా స్థాయిలో భారీ బ్జడెట్‌తో కె.వి.ఎన్. ప్రొడక్షన్స్, మాన్‌స్టర్ మైండ్ క్రియేషన్స్ సంస్థలు నిర్మిస్తున్నాయి. యాక్షన్ ప్రియులను అలరించే కథాంశంతో ఇది సిద్ధమవుతోన్నట్లు సమాచారం. 2025 ఏప్రిల్ 10న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది.



# ఆ పాత్రను ఛాలెంజ్‌గా తీసుకొని చేశా: సుహాస్

'ఇందులో ఆర్జేగా నటించాను. మామూలు కుర్రాడి పాత్రే. అయితే తనకున్న ఫేస్ బ్లైండ్‌నెస్ వల్ల ఎలాంటి సమస్యల్లో ఇరుక్కున్నాడు? ఆ సమస్యలని ఎలా అధిగమించాడు? అనేది ఇందులో ఆసక్తికరమైన అంశం' అంటున్నారు నటుడు సుహాస్. ఆయన హీరోగా నటించిన చిత్రం 'ప్రసన్నవదనం'. పాయల్ రాధాకృష్ణ, రాశి సింగ్ కథానాయికలు. అర్జున్ వై.కె. దర్శకుడు. జె.ఎస్.మణికంఠ, టి.ఆర్.ప్రసాద్‌రెడ్డి నిర్మాతలు. శుక్రవారం సినిమా విడుదల కానుంది. ఈ సందర్భంగా సుహాస్ విలేకరులతో మాట్లాడారు. 'అర్జున్ చెప్పిన ఫేస్ బ్లైండ్ నెస్ కాన్సెప్ట్ చాలాబాగా నచ్చింది. ఆయన అనుకున్న స్క్రీన్‌ప్లే, సర్వైవల్ డ్రామా, ట్కక్లైమాక్స్ అదిరిపోయాయి. అందుకే కథ విన్న వెంటనే చేసేద్దామని ఫిక్స్ అయిపోను. ఈ పాత్ర కోసం పది రోజులు వర్క్ షాప్ చేశాను. దర్శకుడితో కూర్చుని పాత్ర గురించి, దాని ప్రవర్తన, పరిధుల గురించి తెలుసుకున్న తర్వాతే షూట్‌కి వెళ్లాను. ఇందులో యాక్షన్ సీక్వెన్స్‌నైతే సవాలుగా తీసుకొని చేశాను. ఫేస్ బ్లైండ్‌నెస్ ఉన్న పాత్ర కావడంతో ఆ సందర్భాల్లో ఎలాంటి ఎక్స్‌ప్రెషన్స్ ఇవ్వాలనేది ఛాలెంజ్‌తో కూడిన విషయమే. సుకుమార్‌గారి వద్ద ఎన్నో సినిమాలకు పనిచేసిన అనుభవం అర్జున్‌ది. అందుకే అద్భుతంగా తీశాడు.' అని తెలిపారు సుహాస్. తన 'కలర్ ఫొటో' సినిమాకు సహ నిర్మాతగా చేసిన మణికంఠ ఈ సినిమాకు నిర్మాత అని, కాబట్టి ఇది తన హోమ్ బేనర్ అని ఆయన అన్నారు. 'తొలికాపీ చూశాను. చాలా ఎమోషనల్‌గా అనిపించింది. ఇందులో కథానాయికలు పాయల్ రాధాకృష్ణ, రాశీసింగ్‌ల పాత్రలు కూడా కథలో చాలా కీలకంగా ఉంటాయి. కచ్చితంగా అందరికీ నచ్చే సినిమా ఇది' అని నమ్మకం వెలిబుచ్చారు సుహాస్.

# మీరు దానిని ఎప్పటికీ కోల్పోకండి : సమంత



టాలీవుడ్ స్టార్ హీరోయిన్ సమంత అనారోగ్యం కారణంగా కొంతకాలం నటనకు విరామం ఇచ్చిన విషయం తెలిసిందే. మయోసైటిస్ వ్యాధితో బాధపడుతున్న సామ్ ఇప్పుడిప్పుడే కోలుకుంటోంది. ఇక గత కొంతకాలంగా ఈ వ్యాధికి రకరకాల ప్రకృతి చికిత్సలు తీసుకుంటున్న సామ్. చికిత్సలో భాగంగా ప్రకృతి అందాలను ఆస్వాదిస్తూ.. చిల్ అవుతోంది. రీసెంట్‌గా యూరప్ ట్రిప్‌కి వెళ్లిన సామ్ అక్కడే తన పుట్టినరోజును సెలబ్రేట్ చేసుకుంది. అయితే తాజాగా సామ్ పెట్టిన ఒక పోస్ట్ ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది సమంత జోడియాక్ సైన్ (రాశిఫలం) వృషభరాశి అన్న విషయం తెలిసిందే. తాజాగా తన రాశిపై పోస్ట్ పెట్టింది. 'మీరు వృషభరాశిని ఎప్పటికీ కోల్పోకండి' అంటూ ఓ కోట్ షేర్ చేసింది. వృషభ రాశి ఉన్నవారు వెనకడుగు వేయని మనస్తత్వం కలిగి ఉండి ధైర్యంగా ఉంటారని తెలిపింది. దీంతో ప్రస్తుతం సమంత షేర్ చేసిన పోస్ట్ నెట్టింట వైరలవుతుంది. ఇక సినిమాల విషయానికి వస్తే.. యాక్షన్ థ్రిల్లర్ 'సిటాడెల్' తర్వాత సమంత ఒక్క సినిమాకు కూడా సైన్ చేయలేదు. దీంట్లో వరుణ్ ధావన్‌తో స్క్రీన్ షేర్ చేసుకుంది సమంత. విదేశీచిత్రం 'చెన్నై స్టోరీస్' కూడా ఆమె సంతకం చేసింది. అయితే దీనికి సంబంధించి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.




# వినోదాత్మకంగా సాగిన ఆ ఒక్కటీ అడక్కు

ఇటు కామెడీ, అటు సీరియస్ కథలతో అలరించే హీరో అల్లరి నరేష్. కొన్నాళ్ళుగా సీరియస్ కథపై దృష్టి పెట్టిన ఆయన.. తనకు గుర్తింపు తీసుకొచ్చిన కామెడీ జోనర్ లో 'ఆ ఒక్కటీ అడక్కు'తో ఇప్పుడు ప్రేక్షకులు ముందుకు వచ్చారు. మల్లి అంకం ఈ సినిమాతో దర్శకుడిగా పరిచయమయ్యారు. టీజర్, ట్రైలర్ ప్రేక్షకుల్లో ఆసక్తిని పెంచాయి. ఈ సినిమా కోసం ఈవీవీ క్లాసిక్ టైటిల్ ని వాడుకోవడం మరో విశేషం.గణపతి అలియాస్ గణ (అల్లరి నరేష్) సబ్ రిజిస్టర్ కార్యాలయంలో అధికారి. జీవితంలో స్థిరపడినప్పటికీ తనకి ఇంకా పెళ్లి కాదు. సంబంధాలు వచ్చినట్టే వచ్చి రిజెక్ట్ అవుతుంటాయి. తన తమ్ముడికి కూడా పెళ్లయిపోయింది. కానీ తాను పెళ్లి కోసం ప్రయత్నాలు చేస్తూనే వుంటాడు. చివరి ప్రయత్నంగా హ్యాపీ మాట్రిమోనీని సంప్రదిస్తాడు. అక్కడివారు చూపిన మ్యాచ్ లో గుణకి సిద్ధి (ఫరియా అబ్దుల్లా)తో పరిచయం అవుతుంది. తొలి చూపులోనే బాగా నచ్చుతుంది. కానీ సిద్ధికి మాత్రం తనకు ఇంకా తొమ్మిది ఆప్షన్స్ వున్నాయని, అవన్నీ చూశాకే ఒక నిర్ణయానికి వస్తానని గుణని వెయిటింగ్ లిస్టు లో పెట్టేస్తుంది. మరి సిద్ధి, గుణతో పెళ్ళికి అంగీకరించిందా? అసలు సిద్ధి ఎవరు ? జీవితంలో సెటిల్ అయిపప్పటికీ గణకి వివాహం ఎందుకు ఆలస్యం అవుతుంది ? చివరికి గణ పెళ్లి చేసుకున్నాడా లేదా ? అనేది మిగతా కథ. పెళ్లి అనేది ఒక ఎమోషనల్ బాండ్. ఈ ఎమోషన్ ని క్యాష్ చేసుకొని కొన్ని మ్యాట్రీమోనీ కంపెనీలు ఎలాంటి మోసాలకు పాల్పడుతున్నాయి. పెళ్లి విషయంలో ఎంత జాగ్రత్తగా ఉండలానే అంశాలని వినోదాత్మకంగా చెబుతూనే మంచి సందేశం ఇచ్చిన చిత్రమిది. గణ పెళ్లి చూపులతో మొదలైన కథ ఆహ్లాదకరమైన నవ్వులు పంచుతూ ముందుకు సాగుతుంది. గణ మాట్రిమోనీలో జాయిన్ అవ్వడం, అక్కడ స్కీములు, హీరోయిన్ పరిచయం, ఇవన్నీ హిలేరియస్ గా ముందుకు సాగుతాయి. ఇంటర్వెల్ కు ముందు వచ్చిన ట్విస్ట్ బావుంది. సెకెండ్ హాఫ్ లో మాట్రిమోనీ పేరుతో జరుగుతున్న మోసాలు ఒకొక్కటీ వెలుగులోకి తీసుకురావడం, హీరో, హీరోయిన్ ఎమోషన్స్, చివర్లో కోర్ట్ రూమ్ డ్రామా ఇవన్నీ ప్రేక్షకులకు వినోదం పంచుతూనే ఆలోజింపచేసేలా వుంటాయి. గణ పాత్రలో నరేష్ లుక్ కొత్తగా హుందాగా వుంటుంది. కామెడీ సీన్స్ లో నవ్విస్తూనే ఎమోషనల్ సీన్స్ లో హత్తుకున్నారు. ఫారియా నరేష్ కి జోడిగా యాప్ట్. అందం అభినమయంతో ఆకట్టుకుంది. నరేష్ మరదలి పాత్రలో నటించిన జామి లివర్ నవ్వులు పంచింది. మురళీ శర్మ, అజయ్, అనీష్ కురువిల్ల, రాజీవ్ కనకాల, రఘుబాబు, గోపరాజు రమణ పరిధిమేర కనిపించారు. గౌతమి జడ్జ్ గా గెస్ట్ రోల్ పోషించారు. గోపిసుందర్ మ్యూజిక్ ఈ సినిమాకి మరో ఆకర్షణ. పాటలు కలర్ ఫుల్ గా చిత్రీకరించారు, నేపథ్య సంగీతం ఎమోషన్ ని ఎలివేట్ చేసింది. కెమరాపనితనం బావుంది. నిర్మాణ విలువలు ఉన్నతంగా వున్నాయి. అబ్బూరి రవి రాసిన మాటలు ఎమోషనల్ గా కనెక్ట్ అవుతాయి. దర్శకుడు మల్లి అంకం వినోదంతో పాటు మంచి సందేశం వున్న సినిమా ఇవ్వడం సక్సెస్ అయ్యాడు.

Printed,Published by,Owened by **GADDAM NAGARAJU &** Printed at ,arun publication ,HNO 51/1 indhiramma colony,phase 1,nizampet, Hyderabad **RNI. NO TELTEL/2022/83463 &** Published at .HNO 3-123shivanagar colony,Ellanda, Wardhannapet, warangal 506313.. telangana
**EDITOR : GADDAM NAGARAJU . CELL :9494923460 . Website : WWW.tharangalu.com Email : nagarajugaddam009@gmail.com**